# దేవుని మహిమ

## విషయ సూచిక

**పాఠము 1 మహిమ లోనికి రండి** ---------------------------------------------------2
మహిమ అంటే ఏమిటి
శక్తి మరియు మహిమ
మహిమగల దేవుడు
మహిమ కొరకు సృజించబడినాము

**పాఠము 2 మహిమ కొరకు ప్రత్యేకించబడుట** --------------------------------11
క్రొత్త సూచనలు ప్రారంభమవడం
తీసుకోవలసిన నిర్ణయము
యాకోబు తరము

**పాఠము 3 మహిమలోనికి ప్రవేశించడము** -----------------------------------19
ఆవరణము
పరిశుద్ధ స్థలము
అతి పరిశుద్ధ స్థలము
బంగారు ధూప వేదిక
మహిమలోనికి ప్రవేశించుట
క్రమబద్ధమైనది

**పాఠము 4 మహిమలో విడుదల పొందుకొనుట** ----------------------------30
చీకటి తెర
విడుదలను అనుగ్రహించు ప్రభువు
పరలోకమును తెరచు ఆరాధన

**పాఠము 5 బయలుపరచబడే మహిమ** --------------------------------------41
ఆత్మ మండలములో ప్రవేశించుట
దేవుని మహిమను బయలు పరచుట

**పాఠము 6 మహిమగల సంఘమును ప్రత్యక్షత పరచుట** ---------------52
దేవుని మహిమను గూర్చిన జ్ఞానము
మహిమ గల సంఘమును గూర్చిన మర్మము
మహోన్నతుని యొక్క రహస్యమైన స్థలము
మహిమగల సంఘము
దేవుడు ఈ భూమి మీదకు వచ్చినప్పుడు

# 1. మహిమ లోనికి రండి

గడచిన కొంత కాలంగా మనం పరిశుద్ధాత్మ దేవుని క్రియలను అనుభవిస్తున్నాము. ఈ కొద్ది కాల వ్యవధిలో పరిశుద్ధాత్మ దేవుడు తన సంఘానికి సత్యాన్ని బహు అధికమైన రీతిలో విస్తారముగా బయలుపరుస్తున్నారు. తిరిగి నవీన అనుభూతి పొంది ఉజ్జీవింపబడుతున్న కాలంలో మనము ఉ న్నాము. చాలా మంది ప్రజలు సంఘము యొక్క సామాన్యమైన స్థితిలో సంతృప్తి చెందక క్రీస్తుయేసు అను వ్యక్తితో ఒక నూతన ప్రత్యక్షతను పొంది సంబంధం కలిగి ఉన్నారు. ఈ పరిశుద్ధాత్మ క్రియల ద్వారా అనేక మంది పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకొని, పైనుండి వచ్చు శక్తితో నింపబడి పరిశు ద్ధాత్మ వరములతో పనిచేయడం ప్రారంభించారు. అనేకమంది దేవుని స్వరం వినడం నేర్చుకొని ప్రవచిస్తున్నారు. దేవుడు చేయుచున్న ఈ క్రియలలో అనేకమంది తమ వ్యక్తిగత జీవితాలలో మరియు పరిచర్యలో స్వస్థతలు, మహాగొప్ప అద్భుతాలు, సూచక మహత్క్రియలు అనుభవించుచున్నారు.

అయినప్పటికి ఇంకా చాలా మిగిలే ఉందని మనము నమ్ముచున్నాము. నేడు దేవుడు చేయుచున్న ఈ క్రియలను ఆయన కదలికలను చక్కగా వివరించడానికి ఏమైనా సరిపడే పదం ఉ ందని మనం ఆలోచిస్తే అది "మహిమ" అనే పదము అని మనము నమ్ముచున్నాము. మనలో ప్రతిఒక్కరూ ఈ దేవుని మహిమ యొక్క సంపూర్ణ జ్ఞానము కలిగి, దానిని పూర్తిగా అర్థం చేసుకొని పరిపూర్ణ స్థాయిలోనికి రావాలన్నదే ఈ పాఠ్యపుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశ్యము. మహిమ మండలములో జీవించుట ద్వారా కలుగు చెప్పనాశక్యమైన సంతోషము జీవితాలు రూపాంతర పరచబడడము మనము తెలుసుకుంటాము. దేవుని మహిమ మనపై ఉదయిస్తూ ఉండగా, ఆయన మనలో నుండి మహిమ ప్రభువుగా బయలుపరచబడుచుండగా, మన చుట్టూఉన్న ఇతరులు కూడా దేవుని యొక్క అద్భుతమైన సన్నిధిని అనుభవిస్తారు.

## మహిమను గూర్చిన ప్రవచనాలు :

### హగ్గయి ప్రవక్త ద్వారా :

తిరిగి విడుదలవుతున్న (మనకివ్వబడుతున్న దేవుని మహిమను హగ్గయి ప్రవక్త చూసారు. అది మునుపటి మహిమ కంటే అధికంగా ఉంటాదని ఆయన చెప్పారు.

***(హగ్గయి 2:1,3,7,9)***

### యెషయా ప్రవక్త ద్వారా :

లోకము అంతా అత్యధికమైన దేవుని మహిమతో నింపబడిందని దేవదూతలు ఒకరితో ఒకరు చెప్పుకొనుట యెషయా ప్రవక్త విన్నారు.

***(యెషయా 6:1-3).***

### హబక్కుకు ప్రవక్త ద్వారా :

హబక్కుకు ప్రవక్త ముందుగానే రాబోవుచున్న దేవుని మహిమనుగూర్చిన జ్ఞానము కొరకు ప్రవచించాడు. దేవుని మహిమ ఇప్పటికే మన మధ్య ఉంది గాని ఆ మహిమను గూర్చిన జ్ఞానము మరియు అవగాహన మనం పొందుకోవలసి ఉంది

***(హబక్కుకు 2:14).***

## మహిమ :

### మహిమ అంటే ఏమిటి?

దేవుడు మహిమగల దేవుడు. పరిశుద్ధాత్మ దేవుడు మహిమగల ఆత్మ మరియు యేసుప్రభువు మహిమగల రాజు వీరు మహిమ యొక్క ప్రత్యక్షతగా ఉన్నారు. కాబట్టి మనము ఈ మహిమ అంటే ఏమిటో మరియు దాని ఎలా వివరించాలో అని తెలుసుకోవడం చాలా ప్రాముఖ్యము.

## దేవుని యొక్క సన్నిధి :

దేవుని యొక్క సన్నిధి బయలు పరచబడడమే దేవుని యొక్క మహిమ బైబిల్ గ్రంథములో ఈ మహిమ అనేకమైన రీతులుగా బయలుపరచబడింది.

హీబ్రూ మరియు గ్రీకు భాషలలో మహిమను గూర్చిన నిర్వచనాలు ఒకే రీతిలో ఉంటాయి. ఒక వెలుగునిచ్చే పదార్ధమునుంచి వెల్లడి అవుతున్న బహు ప్రకాశమాన, దేదీప్యమానంగా ప్రజ్వరిల్లుతున్నదే మహిమ.

### షకీనా :

షకీనా అనే హీబ్రూ పదము యొక్క అర్ధము ‘‘దేవుని సన్నిధి యొక్క (కలిగిన) దట్టమైన మేఘము’’

### దహించు అగ్ని వలె

***(నిర్గమ 24:15-17)***

పగటి పూట మేఘ స్థంభంవలె - రాత్రిపూట అగ్ని స్థంభము వలె

***(నిర్గమ 40:34-38)***

### డోక్సా :

‘‘డోక్సా’’ అనే గ్రీకు పదముకు మహిమ అని అర్ధము.

డోక్సా అంటే బహుగా మహిమపరచబడి, బహు ఉన్నతముగా హెచ్చించబడి, క్రీస్తు యేసునందు విశ్వాసిని వాగ్దానము చేయబడిన బహుగా ఆశీర్వదించబడిన సంపూర్ణమైన స్థితి.

ఇది క్రీస్తు యేసు యొక్క సంపూర్ణముగా హెచ్చించబడిన రాజరికపు స్థితి.

మనము మహిమ నుంచి అధిక మహిమకు లేదా ‘‘డోక్సా’’ నుండి డోక్సాకు ప్రయాణములో

ఉన్నామని ఈ పదము తెలియజేస్తుంది.

***(2 కొరింథి 3:18)***

**కాబోద్ :**

పాతనిబంధనలో, హీబ్రూ భాషలో మహిమను వివరిస్తూ అధికముగా "కాబోద్" అనే పదము ఉపయోగించబడినది.

దీని యొక్క అర్ధము బరువు, భారము. ఇది అత్యధికమైన, మహిమా ప్రభావము ఘనత గొప్పతనము కలిగిన దేవుడు మన స్తుతి ఆరాధనకు పాత్రుడని చూపిస్తూ ఉంది.

**ప్రవేశించలేకపోవుట :**

***(2 దిన 7:1-2)***

పరిచర్యను ఆపివేసారు :

***(2 దిన 5:13-14)***

మహిమ ఒక బరువు వలె ఉంది

***(2 కొరి 4:17)***

**ఎత్తుటకు**

**(పైకి లేపుటకు కావలసిన శక్తి) :**

ప్రవక్త అయిన యెహెజ్కేలు, తనను ఆత్మ పైకిఎత్తి లోపలి ఆవరణములోనికి తీసుకొని వెళ్ళిందని చెప్పారు. ఆత్మ మనలను పృకృతి సంబంధమైన మండలములోనుండి మహిమ మండలములోనికి ఎత్తుకుని వెళతారు. ఇది ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతమునకు కూడ

***(యెహెజ్కే 43:5).***

**నిలువలేక పోయిరి :**

నిబంధన మందసము మందిరములోనికి తీసుకొని రాబడినప్పుడు "కాబోద్", దేవుని మందిరము మహిమతో నింపబడినది కాబట్టి యాజకులు పరిచర్య చేయటానికి దేవుని మందిరములో నిలువలేక పోయిరి.

**వణుకును పుట్టించింది :**

దానియేలు ఈ విధముగా వ్రాసాడు.

***(దానియేలు 10:10).***

**సాగిలపడేటట్టుగా చేస్తుంది :**

ప్రవక్తయైన యెహెజ్కేలు ఈ విధముగా వ్రాసారు.

*(యెహెజ్కేలు 44:4)*

సాధారణముగా కబోద్ మహిమ బయలుపరచబడినప్పుడు మనము నిలిచి ఉండుట అసాధ్యము.

*(యోహాను 18:4-6).*

### మేఘమువలె రావచ్చు :

సొలోమోను కట్టిన దేవాలయము ప్రతిష్ఠించినప్పుడు మహిమ మేఘమువలె దిగివచ్చింది.

*(1 రాజు 8:6,10,11).*

### అగ్ని వలె దిగి రావచ్చు :

సొలొమోను మందిరము ప్రతిష్టించి ప్రార్థన చేయుచున్నప్పుడు దేవుని అగ్ని దిగివచ్చింది.

*(2 దిన 7:1-3).*

## దేవునని మహిమలోని రెండు భాగములు ఉంటాయి :

### దేవుని మహిమలో రెండు భాగములు :

### 1. తెలియపరచబడని మహిమ :

దేవుడు తన మహిమను తనకు మాత్రమే (ఇతరులకు తెలియజెప్పని మహిమ) మరియు మానవునికి తెలియజెప్పె మహిమ

*(యెషయా 42:8).*

అందుకనే మనము ఆయన నామాన్ని మహిమ ఆపాదించడములో చాలా జ్యాగ్రత్తగా ఉండాలి.

*(కీర్తన 29:2)*

*(కీర్తన 96:7-8)*

*(మత్తయి 6:13)*

### ఈకాబోదు :

ఈకాబోదు అనే పదము కాబోద్ అనే పదమునకు వ్యతిరేక పదము. మహిమ విడిచి పోయెను అని దీనికి అర్థము.

ఇశ్రాయేలు ప్రజలు పాపము చేసినప్పుడు దేవుడు మహిమకు సాదృశ్యముగా ఉన్న నిబంధన మందసము ఫిలిష్తీయుల చేత పట్టపబడినప్పుడు ఎలీ కోడలు తన కుమారునికి ఈకాబోదు అని పేరు పెట్టింది.

***(1 సమూ 4:21-22)***

నేడు అనేకమంది క్రైస్తవ జీవితములో మరియు సంఘములో దేవుడు మహిమ వెళ్ళిపోవడము (ఈకాబోదు యొక్క స్థితి) చాలా సిగ్గుకరమైన విషయము. దేవుడు మనల్ని నిర్మించినప్పుడు అనుగ్రహించిన మహిమ మరలా మనము తిరిగి పొందేంతవరకు మనము దేవుడు సృజించిన ప్రణాళికచెప్పున ఎన్నటికి ఉండలేము.

**శక్తి మరియు మహిమ :**

దేవుని లేఖనాల ప్రకారము, శక్తి మరియు మహిమ కలసికట్టుగా వెళ్ళడవుతుంది.

***(కీర్తన 63:1-2; 145:11)***

***(మత్తయి 6:13)***

***మార్కు 13:26;***

***యూదా 1:25;***

***ప్రక 5:13;***

***ప్రక 15:8;***

***ప్రక 19:1.***

మనము మహిమ మండలములో ప్రవేశించినప్పుడు, అందులో జీవించుచూ ఉన్నప్పుడు అధికమైన శక్తితో పనిచేయుటకు ఆశించవచ్చు.

**మహిమగల దేవుడు :**

**తండ్రియైన దేవుడు :**

**ఆయన మహిమ గొప్పది :**

కీర్తనా కారుడైన దావీదు దేవుడు గొప్ప మహిమ కలిగి ఉన్నాడని వివరించాడు.

***(కీర్తన 138:5)***

**మహిమగల తండ్రి :**

అపొస్తులుడైన పౌలు దేవునిని మహిమగల తండ్రిగా వివరించాడు.

***(ఎఫెసీ 1:17)***

**మహిమగల దేవుడు :**

అపొస్తులు కార్యములలో ఆయన మహిమగల దేవునిగా సంబోధించ బడ్డారు.

***(అపొ. 7:2)***

### పరిశుద్ధాత్మ దేవుడు :

### మహిమగల ఆత్మ :
అపొస్తులుడైన పేతురు పరిశుద్ధాత్మను మహిమగల ఆత్మగా సంబోదించాడు.

*(1 పేతురు 4:14).*

### కుమారుడైన దేవుడు :
బైబిల్ గ్రంథములో 15 లేఖన భాగాలలో యేసుక్రీస్తును గూర్చి మహిమను గూర్చి వివరించారు.

### మహిమగల రాజు :
దావీదు యేసయ్య మహిమగల రాజు అని ముందుగానే ప్రవచించారు.

*(కీర్తన 24:7)*

### మహిమ గల నిరీక్షణ :
మనలో ఉన్న యేసయ్య మహిమగల నిరీక్షణ అని అపొస్తలుడైన పౌలు వివరించారు.

*(కొల 1:27).*

### మహిమగల ప్రభువు :
అపొస్తులుడైన యాకోబు యేసయ్యను మహిమగల ప్రభువుగా సంబోధించారు

*(యాకోబు 2:1).*

### కనపరచబడిన మహిమ :

*(యోహాను 1:14)*

అద్భుతాలు బయలుపరచబడిన మహిమ

(యేసయ్య చేసిన అద్భుతాలలో మహిమ బయలుపరచబడినది అపొస్తులుడైన యోహాను చెప్పారు

*(యోహాను 2:11).*

### వెలుగు మరియు మహిమ :
యేసయ్య వెలుగుగాను మరియు మహిమ గాను ఉన్నారు.

*(ప్రకటన 21:23-26).*

### మహిమగల జ్ఞానము :
దేవుడు మన హృదయములో ఆయన వెలుగును ప్రకాశింపజేసి ఆయన మహిమగల జ్ఞానమును అనుగ్రహించారు.

*(2 కొరి 4:6)*

**మహిమ గలిగిన ప్రకాశము :**
యేసు క్రీస్తు తండ్రియైన దేవుని యొక్క మహిమ మూర్తి యై యున్నారు.

*(హెబ్రీ 1:1-3)*

**రూపాంతరము :**
యేసయ్య మహిమలోనికి రూపాంతర పరచబడినారు

*(లూకా 9:28-32).*

**పుఃనరుత్థానము :**
యేసయ్య పరిశుద్ధాత్మ శక్తితో పునరుత్థానము చెందారు. దీనినే అపొస్తులుడైన పౌలు తండ్రియైన దేవుని మహిమగా సంబోధించారు.

*(రోమా 6:4)*

**మహిమతో రానైయున్న క్రీస్తు :**
అపోస్తులుడైన లూకా యేసు క్రీస్తు ప్రభువు మహిమతో వస్తారని వ్రాసారు.

*(లూకా 21:27).*

ఆయన పరిపూర్ణత యందు మహిమ బయలుపరచబడింది.

దేవుడు పరిపూర్ణత యందు మహిమ బయలుపరచబడింది. ఆయన జ్ఞానములో, బుద్ధిలో, తెలివిలో, వివేకములో, శక్తిలో, కరుణలో, ప్రేమలో, జాలిలో అన్నింటిలో దేవుని మహిమ బయలుపరచబడింది. ఇది ప్రభువు యొక్క మహా గొప్ప ప్రభావమును ఔనత్యమును చూపిస్తుంది. దానియేలు దీనినే చూసారు.

*(దాని 7:9,10,13,14).*

దేవదూతలు దేవుని మహిమను వెళ్ళడి చేస్తాయి.

దేవదూతలు దేవుని మహిమను వెళ్ళడి చేయడానికి సృజించబడ్డాయి.

*(ప్రక 18:1)*

*(లూకా 2:9).*

**మహిమ కొరకు సృజించబడ్డాము :**
ఆదాము, హవ్వ దేవుని మహిమ కొరకు సృజించబడ్డారు. వారు ఆయన మహిమతో కప్పబటి ఈ భూమమీద ఆయన పరిపూర్ణ మహిమను వెళ్ళడి చేయడానికి నియమించబడ్డారు. గాని వారు పాపము చేసినప్పుడు ఆత్మయముగా చనిపోయారు, వారి నుండి మహిమ వెడలి పోయినది, వారికమీదట మహిమతో కప్పబడలేదు గాని తమ దిగంబరత్వముతో సిగ్గుపడి పొదచాటున దేవునికి కనబడకుండా దాకున్నారు.

*(రోమా 3:23).*

దేవుడు మానవ జాతిని ఆ పడిపోయిన స్థితిలో విడిచిపెట్టలేదు గాని క్రీస్తు యేసునందు మనలను మరలా తిరిగి బ్రతికించారని అపొ. పౌలు వివరించారు.

*(1 కొరి 15:22).*

### కుమారులను మహిమలోనికి తీసుకొని వచ్చుట :

యేసయ్య తన మరణ అనుభవములో అనేకమంది కుమారులు కుమార్తెలను మహిమలోనికి తీసుకొని వచ్చారు. ఆయన మన సృష్టికర్తగా మనలను మన సృష్టి ఉద్దేశ్యముకు మరలా తీసుకొని వస్తున్నారు

*(హెబ్రీ 2:9-10).*

విశ్వాసిగా పిలువబడుచున్న ప్రతి ఒక్కరూ దేవుని మహిమను కనుపరచడానికి సృజించబడ్డారు.

*(యెషయా 43:7).*

మనము దేవుని మహిమ యొక్క స్తుతిగా ఉన్నాము

*(ఎఫెసీ 1:11-12).*

### మట్టి పాత్ర :

దేవుడు మట్టిపాత్రలైన మన ద్వారా తన మహిమను వెళ్ళడి చేయడానికి నిర్ణయించుకొన్నారు. యెషయా ప్రవక్త దీనికోసం వ్రాసారు

*(యెషయా 60:1-2).*

అపొస్తులుడైన పౌలు దీనినే వివరించారు.

*(2 కొరి 4:6,7).*

## మహిమలోని 3 మండలములు :

మహిమలో 3 మండలాలు ఉన్నాయి అవి .

### 1. మహిమ :

నేడు అనేకమంది దేవుని మహిమను గొప్ప సంతోషముతో మహాగొప్ప అద్భుతముతో అనుభవిస్తున్నారు.

### 2. అధికమైన మహిమ :

మనము కొన్ని సార్లు ఈ మండలములోనికి వెళుతున్నాము. ఈ అధికమైన మహిమ మండలములో మనము చాలా గొప్ప అద్భుతములను ప్రత్యక్షతలను అనుభవిస్తున్నాము.

### 3. మహా గొప్ప మహిమ :

ఇది అంత్యకాలంలో బయలుపరచబడు మహిమ, నీళ్ళు సముద్రమును కప్పినట్లుగా దేవుడు మహిమను గూర్చిన జ్ఞానం ఈ భూ ప్రపంచాన్నంతా కప్పుతుంది.

యేసు క్రీస్తు యొక్క మహిమ మనలో స్పష్టముగా ప్రతిబింబిస్తుంది. అపొస్తులుడైన పౌలు దీనిని గూర్చి వ్రాసారు

***(2 కొరి 3:18).***

యేసయ్య తన యొక్క మహిమ ప్రత్యక్షతలో మనలో కనపరచబడాలని మనము కోరుకోవాలి.

మనలను దీవించు ఆయన మహిమను అనుభవించాలనే ఆశ మాత్రమే కాదుగాని భూలోక ప్రజలంతా ఆయన మహిమా ప్రభావము వైపు త్రిప్పబడాలని ఆశను కలిగి ఉంటాము. ఈ ఉద్ధేశ్యము కొరకే దేవుడు మనలను సృజించారు.

## మీ పుఃన రాలోచనకై కొన్ని ప్రశ్నలు ః

1. 3 లేఖన భాగాలు వాడి మహిమను మీ సొంత మాటలతో వివరించండి ?
2. వాక్యములో దేవుని మహిమ మరియు శక్తి ఏవిధముగా సంబందము కలిగి ఉంది ?
3. యేసయ్య మహిమతో పోల్చబడి ఏ విధముగా చిత్రీకరించబడ్డారు? 3 ఉదాహరణలు ఇవ్వండి?

# 2వ పాఠము

## మహిమలోనికి ప్రత్యేకించబడి వేరుచేయబడుట ః

## బయటకి వచ్చుట, లోపలికి వెళ్ళుటయే ః

అపొస్తు పౌలు కొరింథి సంఘానికి వ్రాస్తు

***2 కొరింథీ 6:17.***

మనం దేవుని మహిమలోనికి రావలెనని ఆశపడి నప్పుడు మనలను ఆటంకపరచి, వెనుకకు లాగే లనేకమైన లోక సంబంధమైన విషయాలనుంచి వేరుచేయబడలేము. హెబ్రీ గ్రంథకర్త వ్రాస్తు

***హెబ్రీ 12:1,***

ఇక్కడ హెబ్రీ గ్రంథకర్త వ్రాస్తు మన పనులు స్నేహితులు మరియు బావోద్రేకాలని బరువులతో పోల్చబడినవి.

### సూచనల యొక్క క్రొత్త ప్రారంభము ః

మండుచున్న పొదలో దేవుడు మోషేకు ప్రత్యక్షమైనప్పుడు అది ఇశ్రాయేలు ప్రజలకు క్రొత్తగా సూచనలు ప్రారంభించబడిన కాలం

***(నిర్గమ 2:2,3).***

ఈ అద్భుతములు ఐగుప్తు ప్రజలమీదికి వచ్చిన 10 తెగుళ్ళతో కొనసాగించబడినది. ఆ తరువాత దేవుడు ఎర్రసముద్రాన్ని చీల్చి ఇశ్రాయేలు ప్రజలను, ఐగుప్తీయుల చేతి నుండి విడిపించారు, పగటి పూట నీడ నిచ్చుటకు మేఘ స్తంభమువలె ఏవిధముగా తెలుసుకొంటామో అనే విషయాన్ని మనం తెలుసుకుంటాము.

దేవుడు వాళ్ళకు కావలసిన ఆహారాన్ని పానీయాన్ని అనుగ్రహించారు. వాళ్ళ ప్రయాణమంత అద్భుతాలుతో జతచేయబడినది. గాని ఎప్పుడైతే దేవుడు తన ధర్మశాస్త్రాన్ని యిచ్చుటకు మోషేను సీనాయి పర్వతము మీద తెలియపరిచారో ప్రజలు విని విశ్వసించుటకు ప్రత్యేకమైన సూచనలు యివ్వబడతాయని దేవుడు చెప్పాడు.

దేవుడు మేఘము నుండి ప్రజలతో మాట్లాడెను

***(నిర్గమ 19:9).***

**ఉరుములు, మెరుపులు, దట్టమైన మేఘము, భూరధ్వని వంటి శబ్దం, దట్టమైన పొగ, అగ్ని :**

ఈ సూచనలు కొనసాగించబడుచుండగా దేవుడు కొండపైన మోషేతో మాట్లాడుచున్నాడు అనే విషయాన్ని ప్రజలకి ఎటువంటి అనుమానం లేదు. దేవుడు మోషేకు చెప్పిన రితిలో ప్రజలు నమ్ముటకు యిదంతా జరిగినది

***(నిర్గమ 19:16, 18).***

**ప్రజల యొక్క స్పందన :**

ఇశ్రాయేలు ప్రజలు చూచిన అన్ని విషయాలను గురించి ఆలోచించండి. ఐగుప్తు ప్రజలమీదకు వచ్చిన తెగుళ్ళు అసాధారణమైన రీతి ఎఱ్ఱసముద్రము చీల్చబడుట, అద్భుతమైన విధముగా దేవుడు వాళ్ళకు నీళ్ళను అనుగ్రహించుట, ఉరుములు మెరుపులు, దట్టమైన మేఘము, ధూమము మరియు బూరధ్వని వంటి శబ్దము మరియు పర్వతములు బద్దలగుట వీటన్నింటిని గురించి ఆలోచించండి. ఇన్ని వాస్తవాలతో దేవుడు తన ఉనికిని చాటి వారి పక్షన నిరంతరము అద్భుతాలు చేస్తున్నప్పటికి ఇశ్రాయేలు ప్రజలు బంగారు దూడను చేసుకొని దానిని ఎదుట సాగిలపడి దానిని ఆరాధించారు. వీరు ఎంత నమ్మకము లేని ప్రజలు

***(నిర్గమ 32:4,7,10)***

దేవుడు వీరిని నాశనము చేయాలని అనుకోవడములో ఎమైన ఆశ్చర్యము ఉందా. ఈ అధ్యాయము చదువుచున్న మనం ఇశ్రాయేలు ప్రజలు యింత ఘోరమైన పనిని ఏలా చేసారని వాళ్ళవైపు వేలుచూపుచు ఆశ్చర్యపొగలము గాని ఏమైయిందా అని లోతుగా పరిశీలన చేద్దాం.

**మోషే ఇశ్రాయేలు ప్రజల యొక్క నాయకుడు :**

దేవుడు ఇశ్రాయేలు ప్రజలను వారికి అర్ధము కాని క్రొత్త మార్గములో, వారికి తెలియని క్రొత్త ప్రదేశములో వారిని నడిపించుచున్నాడు. ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తులో 430 సం॥రాలు ఉన్నారు. ఈ సమయములో అనేక తరాలు గడిచిపోయాయి. మోషే ఇశ్రాయేలీయులను వారికితెలియని క్రొత్త దేవుని ఆరాధించుటకు నడిపించు చున్నాడు. మోషే దేవుని చేత పిలువబడినాడు. మోషే దేవునితో వ్యక్తిగత సంబంధము గలిగి ఉన్నాడు గాని ఇశ్రాయేలు ప్రజలు లేరు.

వాళ్ళు మోషే చనిపోయారని అనుకున్నారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితులగుండా మోషే అప్రయాణం చేసాడు. రోజులు గడిచె కొద్ది ఆ కష్టము పెరుగుతు ఉంది.

వారు బంగారు దూడను చేసినప్పుడు ఐగుప్తు దేశములో వారు జీవితాంతము చూచిన విగ్రహారాధన అనే పాత పాపపు పద్ధతిలోనికి వెళ్ళిపోయారు. వారి యొక్క తల్లిదండ్రులు మరియు పూర్వికులు చూసిన ఆదే పద్దతిని వీరు కొనసాగించారు. ఇది పాపమునకు తక్కువ ఏమికాదుగాని జరిగిన విషయాన్ని స్పష్టమైన రీతిలో తెలియచేస్తుంది.

నేడు కూడా అనేక మంది పరిశుద్ధాత్మ శక్తిని తృణీకరించుచున్నప్పుడు ఇదే పనిని చేస్తున్నారు. వారు దేవుని తమకు అనుకూలమైన రీతిలో ఆరాధించాలని అనుకుంటున్నారు. వారు ప్రజల యొక్క విధి విధానములో కొనిసాగాలని అనుకుంటారు తప్ప నూతనమైన విధానములో ముందుకు కొనసాగరు.

**చేసుకోవలసిన ఎంపిక : మోషే ఒక నిర్ణయం తీసుకొన్నారు :**

మోషే తన జీవితములో అనేక విషయాలను వదులుకున్నారు అతడు ఒక నిర్ణయము తీసుకొనక ముందే ఒక బుట్టలో పెట్టబడి నైలునదిలో విడువబడ్డాడు. అతడు ఫరోకు మనవడు అయినప్పటికి తనకు గలిగిన ఐశ్వర్యము మరియు అధికారాన్ని విడిచిపెట్టాడు అర్పణములో కొంచెము సౌకర్యవంతమైన పరిస్థితిని ఏర్పరుచుకొని ఒక కుటుంబాన్ని కలిగి ఉన్నాడు గాని అక్కడ నుండి కూడ దేవుడు విడిచి రమ్మన్నారు.

దేవునిచే ఎన్నుకోబడి తయారుచేయబడిన నాయకులలో మోషే గొప్ప ఉదాహరణ. దేవుడు ఇశ్రాయేలు ప్రజలందరిని నాశనము చేసి మోషే యొక్క సంతానమును గొప్పజనాంగముగా చేస్తాను అని దేవుడు చెప్పినప్పుడు మోషే ఇశ్రాయేలు ప్రజలను విడిచి పెట్టలేదు గాని వారి పక్షాన మధ్యవర్తిగా ఉండి దేవునికి విజ్ఞాపన చేసాడు

***(నిర్గమ 33:1,2,3)***

దేవుడు వారితో కూడ తన దూతను పంపుతానని చెప్పాడు. అది ఎవరో ఒక సామాన్యమన దూత కాదుగాని దేవుడు ఆ దూతను తనగా వర్ణించుకొన్నారు. దీనికి మోషే ఈ విధముగా జవాబు యిచ్చారు.

***(నిర్గమ 33:15).***

మోషే దేవుని సన్నిధి ఎంతగా కోరారు అంటే ఆ సన్నిధి లేకుడ ముందుకు వెళ్ళుటకు నిరాకరించాడు.

### దేవుని సన్నిధిని కోరుకొనుట ః

ఇశ్రాయేలు ప్రజల యొక్క పాపమును బట్టి మోషే తనగుడారాన్ని పాలెం వెలుపల వేసుకొవలసి వచ్చింది ప్రజలకు వేరుగా ఉండుటను బట్టి దేవుడు మహిమ మోషేతో కొనసాగింది

***(నిర్గమ 33:7-10, 17).***

### అతని హృదయ ఆవేదన ః

మోషే దీనితో సరిపెట్టుకొనలేదుగాని దేవుడు నీ మహిమను చూపించమని, ప్రార్ధన చేసాడు. మోషే ఎల్లప్పుడు దేవుని నుంచి అధికమైన విషయాలను కోరుకున్నారు.

***(నిర్గమ 33:18).***

### మహిమ దిగి వచ్చుట ః

దేవుని యొక్క సన్నిధిని మోషే కోరుకొనుట వలన దేవుని మహిమ దిగివచ్చింది

***(నిర్గమ 34:29-30)***

***(నిర్గమ 33-35)***

నేడు మనకు మోషే యొక్క జీవితము ఒక ప్రేరణతో కూడిన సవాలువంటిది. మోషే దేవుని యొక్క స్నేహితుడు అయినప్పటికి అతడు యింక అధికమైన విషయాలను కోరుకొన్నాడు దేవుడు తన దూతనే స్వయంగా పంపుతానని చెప్పినప్పటికి కూడ మోషే స్వయంగా దేవుని యొక్క సన్నిధిని కోరుకొన్నాడు దేవుని నుంచి వేరు చేసే దేనినుంచి అయిన లేదా ఏమనుష్యుని అయిన మరియు

ప్రతి విషయమునుంచి తన్ను తాను వేరుచేసుకున్నారు. మోషేలో ఎటువంటి రాజీపడే తత్వము లేదు.

### అబ్రాహాము యొక్క నిర్ణయము :

బైబిల్ గ్రంథములో దేవుడు మాట్లాడిన క్షణమునుంచి అబ్రహాము యొక్క జీవితము ప్రారంభము అగుట మనం చూస్తాం

***(ఆది 12:1).***

దేవుడు అబ్రహాముకు అద్భుతమైన అవకాశాన్ని యిచ్చారు గాని అబ్రాహాము దేవుని మాట విని తన దేశాన్ని మరియు స్వజనులను విడిచినప్పుడే అది ప్రారంభించబడినది.

### పాతనిబంధన కాలం నాటి ప్రవక్తలు :

పాత నిబంధనలో ఉన్న ఒకొక్క ప్రవక్త గురించి మనం చదివినప్పుడు అందులో దేవుడు వారితో చేయమన్న త్యాగాలు మరియు అవి ఏవిధముగా దేవుని లోతుగా తెలుసుకొనుటకు తొడ్పడతాయో అనేవిషయాన్ని ధ్యానం చేయాలి.

### బాప్తిస్మం యిచ్చు యోహాను :

బాప్తిస్మం యిచ్చు యోహాను తన్ను తాను ఇశ్రాయేలు ప్రజలనుంచి ఏవిధముగా దూరపరచుకొన్నడో మనకు చెప్పబడలేదుగాని తల్లి గర్భంనుంచే అతడు సామాన్యమైన అన్ని విషయాలనుంచి వేరు చేయబడినాడు.

***(లూకా 1:15)***

మత్తయి వ్రాసిన సువార్తలో మనం ఏమని చదువుతామంటే

***(మత్తయి 3:1-4).***

యోహాను తన్ను తాను ప్రజలనుంచి వేరు చేసుకొని అరణ్యములోనికి వెళ్ళాడు. తాను తినే ఆహారములోగాని వేసుకొనే వస్త్రంలో గాని ప్రజలనుంచి వేరైనాడు. ఒక వేళ ఎవరైన మనలను యోహాను తాను వేసుకొన్న ఒంటె చర్మమును తింటున్న మిడతలను ఆనందించుచున్నాడ అనే ప్రశ్న అడిగితే కాదు అనే జవాబును చెప్పలేం. అతను వాటిని ఆనందించాడని నేను అనుకోను. గాని అతని జీవితము పైన దేవునికి ఉన్న పిలుపును నిజంగా కాపాడుకొనుటకు అతడు ఈ వెలను చెల్లించవలసి వచ్చింది. ఎవరైనప్పటికి సమస్త పరలోక మహిమను వాడి ఈ భూమిమీదకు సామాన్యమైన మనిషిగా వచ్చిన యేసయ్య కంటే గొప్ప ఉదాహరణలేదు ఆయన దేవుడుగా తనకు ఉన్న సర్వ హక్కులను మరియు సకల ధన్యతలను విడిచిపెట్టి ఈ భూమిమీదకు సామాన్యమైన మనుష్యునిగా వచ్చారు.

***(ఫిలిప్పి 2:5).***

### మన నిర్ణయముః

అనేక నిర్ణయాలు ఒక్క క్షణములో తీసుకొనేవికావు గాని అవి నిరంతరము మనం పాటించె నిర్ణయాలుగా ఉండి మన జీవనశైలిగా మారుతుంది. యేసుప్రభువు మనకు ఏమని చెప్పారు అంటే

***(మత్తయి 6:3),***

అపొస్తులుడైన పౌలు ఏమని చెప్పారు అంటే

***(1 కొరింథి 10:31).***

మనం దేవునిచే ఏర్పరచబడిన గమ్యము నెరవేర్చుటకు మరియు మనచుట్టు ఉన్న ప్రపంచములో దేవుని మహిమను మోసే వారిగా ఉండాలంటే ఎడబాటు అనేది ఖచ్చితముగా అవసరము.

యెూహెూషువా ఇశ్రాయేలు ప్రజలకు వాళ్ళు తీసుకోవలసిన నిర్ణయాల కోసం చాల ఖచ్చితముగా (దానితో వారిని ఎదిరించారు) ఎదిరించారు (హెచ్చరిక) నేడు మనం కూడ అదే నిర్ణయాన్ని తీసుకొని ఖచ్చితముగా పాటించాలి.

***(యెహెూషువా 24:15).***

## పరిశుద్ధమైన జీవితాన్ని జీవించుట :

పాపం ఉన్న చోట దేవుని సన్నిధి మరియు ప్రసన్నత నిలువదు మనం దేవుని సన్నిధిని మరియు మహిమను అనుభవించాలంటే మనమట్టుకు మనం ఈ లోకంలో ఉన్న లోక మాలిన్యం (శరీర మాలిన్యం) నుండి వేరై మనలను మనం శుద్ధికరించుకొని దేవుని యొక్క పరిశుద్ధతలో నడచుచూ జీవించాలి.

అపొస్తులుడైన పౌలు ఏమని వ్రాసారంటే

***(2 కొరింథి 6:17)***

***(2 కొరింథి 18; 7:1).***

అపొస్తులుడైన పేతురు దీనిని ఈ విధముగా చెప్పారు.

***(1 పేతురు 1:13-16).***

దేవుడు తనను నిజముగా ఆత్మతో మరియు సత్యముతో ఆరాధించెవారిని వెదకుచున్నారు

(అపొస్తులుడైన యోహాను ఏమని వ్రాసారంటే

***(అపొ 4:23, 24).***

## దేవుని ముఖమును ముఖ కాంతిని వెదుకుట :

మనం మహిమగల తరముగా అనగా యాకోబు సంతానములో భాగంగా ఉండుటకు నిర్ణయించుకోవాలి. ఈ తరం దేవుని ముఖకాంతిని వెదకుతారు.

మోషే ఎల్లప్పుడు దేవుని కోసం అధికముగా తెలుసుకోవాలని ఆశపడ్డారో మనం కూడ దేవుని వెదకాలి

***(కీర్తన 24:6).***

దావీదు ఇంకను వ్రాస్తు

*(కీర్తన 27:8,4; 26:8)*

## పరిశుద్ధాత్మ దేవునితో :

*హెబ్రీ 6:4;*

*పిలిప్పీ 3:12*

మోషేవలె మనం కూడా రెండవ అతిశ్రేష్ఠమైన దేవదూత కొరకు ఆచార సంబంధమైన సంఘ ఆచారాల కొరకు ఎదురుచూడం. కేవలము అద్భుతమైన దేవుని ప్రశన్నత కొరకు ఎదురుచూస్తాం.

## ఆత్మలో జీవించుట :

క్రొత్తగా జరిగిన ఆత్మనడిపింపు కార్యములో మధ్యలో ప్రయాణము చేస్తున వ్యక్తులు సాధారణముగా ఇంతకుముందు ఆత్మ నడిపింపు కార్యములో పాల్గొన్న వారిచే దాడికి గురవుతారు. ఇది ఎప్పుడు సత్యముగానే ఉంది. ఒక బయలుపరచబడిన సత్యములో స్థిరపరచబడి విశ్రాంతి తీసుకొనుట చాలా సులువేగాని నేడు దేవుడు ఏమని చెప్పుచున్నారో తెలుసుకొని దాని ప్రకారం ముందుకు వెళ్ళుట కష్టం ఈ గుంపు ఆత్మమండలములో జీవించుట ప్రారంభించారు గాని ఇప్పడు శరీరమండలములో జీవించుచున్నారు.

*(గలతీ 4:29)*

*(1 కొరింథి 2:14).*

## రూపాంతరము పరచబడుట :

ఈ శ్రమలు శోధనలనడుమ దేవుడు మన జీవితాలలో యికను అధికమైన మహిమను తీసుకొని వచ్చుట కొరకు పని చేస్తున్నారు.

*2 కొరింథి 4:17;*

*హెబ్రీ 2:10.*

ఆయన మహిమ మనలను రూపాంతర పరచును

*(2 కొరింథి 3:18).*

దేవుడు తన మహిమను మనకు అనుగ్రహించారు.

*(యోహాను 17:22).*

## ఆయన మహిమను ప్రకాశించనిచ్చెదము :

దేవుని మహిమ మన మీద కనబడుతుంది. అనేక మంది అసాధారణమైన రీతిలో ఆ మహిమచే ఆకర్షించబడతారు. అప్పుడు గొప్ప సంతోషము మరియు అధికమైన సంపద కలుగుతంది.

*(యెషయా 60-1-5).*

అపొస్తలుడైన లూకా కూడ వెలుగు కోసం చెప్పారు

*(లూకా 11:36).*

**ఆయన మహిమను కోరుకొనుట :**

1. మోషేవలె : మోషే దేవుని మహిమకు ఏవిధముగా కోరుకున్నాడో దానిని జ్ఞాపకము చేసుకొనుడి.

*(నిర్గమ 33:18)*

2. దావీదువలె : దావీదు దేవుని మహిమను ఏవిధముగా కోరుకున్నాడో

*(కీర్తన 26:8)*

యేసు క్రీస్తువలె : యేసుక్రీస్తు ఆమహిమను కోరుకొన్నారు.

*(యోహాను 17:1,5).*

ఆయన తన మహిమను మనకు యివ్వాలని ఆశపడుచున్నారు.

*(యోహాను 17:22, 24).*

**ఆ మహిమను పొందుకొవడము :**

*1 దిన 16:27*

ఆత్మ యొక్క ఐక్యత: యేసుక్రీస్తు మానవ జాతి పాపపరిహారార్ధము కొరకు శిలువమరణాన్ని ఎదుర్కొనే ముందు తాను దేవుని మహిమ పరచాలని తాను దేవునిచే మహిమపరచబడాలని ప్రార్ధన చేసారు.

**తండ్రియైన దేవుడు, యేసుక్రీస్తులో మహిమ పొందారు :**

*(యోహాను 17:1,4,5).*

యేసు క్రీస్తు మనలో మహిమ పొందారు : యేసయ్య మనలో మహిమ పొందుతారని చెప్పారు.

*(యోహాను 17:9,10).*

**ఆయన తన మహిమను మనకు అనుగ్రహించారు :**

*యోహాను 17:20-22.*

మనం ఆయన యొక్క మహిమలో నిత్యము బ్రతకాలి.

*యోహాను 17:24.*

దేవుని కొరకు మరియు ఆయన మహిమ కొరకు దాహం కలిగి ఉండాలి. మనం దేవుని మహిమ కొరకు దాహం కలిగి ఉండుట కంటే ఏ తక్కువైన పనిని చేయగలము. ఎంత దాహం కలిగి ఉంటామో అంతగా పొందకుంటాము

*(కీర్తన 63:1,2);*

*(కీర్తన 42:1,2)*

*(మత్తయి 5:6).*

ఆయన లోముందుకు కొనసాగాలి : మనం ఆయనలోనికి వెళ్ళాలి

*(ఫిలిప్పీ 3:12).*

దావీదు ఏమని వ్రాసారంటే

*(కీర్తన 63:8)*

**లోనికి రావాలంటే బయటకు వెళ్ళాలి :**

మనం ఈ పాఠాన్ని ఇదేమాటలతో ప్రారంభించాము. దేవుడు మనకు అనుగ్రహించిన సమస్తన్ని పొందుకోవాలంటే మనం బయటకు వచ్చి ప్రత్యేకముగా జీవించాలి. దేవుడు తన అత్యధికమైన మహిమతో మనమధ్యలోకి వచ్చె ముందు మనం ఈ అన్ని పరిస్థితులనుంచి వేరు చేయబడాలి.

*(హెబ్రీ 12:1).*

ఆ బరువు ఏదైనప్పటికి, మనకు మన దేవునికి మధ్య ఉండుట తగదు. దేవునికి మరియు మనకు మనజీవితాలలో తన ఉద్ధేశ్యము నెరవేర్చబడుటకు ఎటువంటి సంబంధమైన ఆచారవ్యవహారఖులైన సంస్థలైన లేదా గత కాలపు విషయాలైన ఉండుట తగదు. మన నిర్ణయము తీసుకొనబడినది. ఫిలిప్పీ పత్రికలో పౌలుగారు చెప్పినట్లుగా మనం కూడ ఈ మాటలను చెప్పగలము

*(ఫిలిప్ప 3:13,14).*

## మీ పుఃన రాలోచనకై కొన్ని ప్రశ్నలు :

1. మోషే యొక్క నిర్ణయము ఏమిటి? అది నిజముగా వెల చెల్లించవలసిన నిర్ణయమా?
2. యాకోబు తరం యొక్క ఆరు లక్షణాలను వివరించండి?

# 3వ పాఠము

## మోషే ప్రత్యక్ష గుడారము ః

నేడుమనం దేవుని సన్నిధిలోనికి ప్రవేశించడానికి మోషే ప్రత్యక్షత గుడారము మనకు క్రమబద్ధమైన ప్రత్యక్షతను తెలియ చేస్తుంది. మోషే ప్రత్యక్షత గుడారము పరలోక సంబందమైన ఛాయయని హెబ్రీ గ్రంథకర్త వ్రాసారు. నేడు మనం అద్భుతమైన దేవుని సన్నిధి లోనికి ప్రవేశించే పద్ధతిని తెలియ చేయుటకు ఇది ఒక దృశ్యపూర్వకమైన నమూన

***(హెబ్రీ 8:5). ః***

మోషే గుడారము అమర్చబోయినప్పుడు కొండమీద నీకు చూపబడిన మాదిరిచొప్పున సమస్తమును చేయుటకు జాగ్రత్తపడుము అని దేవునిచేత హెచ్చరింపబడిన ప్రకారము ఈ యాజకులు పరలోకసంబంధమగు వస్తువుల ఛాయా రూపకమైన గుడారమునందు సేవచేయుదురు.

**1. ఆవరణము** ః

**2. పరిశుద్ధ స్థలం** ః

**3. అతి పరిశుద్ధ స్థలం** ః

## ఆవరణము ః

### ద్వారము ద్వరా ప్రవేశించుట ః

***(కీర్తన 100:4)***

కృతజ్ఞతార్పణలు చెల్లించుచు ఆయన గుమ్మములలో ప్రవేశించుడి కీర్తనలు పాడుచు ఆయన ఆవరణములలో ప్రవేశించుడి ఆయనను స్తుతించుడి ఆయన నామమును ఘనపరచుడి.

దేవుడు మనకు అనుగ్రహించిన ప్రతిదాని కొరకు మరియు గొప్ప రక్షణ కొరకు హృదయ పూర్వకముగా కృతజ్ఞతలు చెల్లించుచు, ఆయన గుమ్మములలోనికి ప్రవేశించాలి.

ఆ ద్వారము (మార్గం) ప్రభువైన యేస క్రీస్తే.

***యోహాను 14:6.***

యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమునుబీ నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు.

యేసుక్రీస్తు అనే వ్యక్తి ద్వారా రక్షణ ద్వారంలోనికి మనం ప్రవేశించి అద్భుతమైన దేవుని మహిమగల మార్గంలో మన ప్రయాణాన్ని ప్రారంభిస్తాం. అనేకమంది దేవుని గుమ్మములోనికి ప్రవేశించి నీతిగా బ్రతుకుటకు నిర్మయించుకుంటారు గాని దేవునితో బహులోతైన దగ్గర సంబందము కలిగి ఉండరు. వాళ్ళ విశ్వాసులే తప్ప శిష్యులు కారు.

వాళ్ళు ఐగుప్తును విడిచి పెట్టారు గాని వాగ్ధన భూమియైన కానాను లోనికి ప్రవేశించలేదు. వారు దేవునితో లోతైన సంబంధము కలిగి ఉండరుగాని ఆయనకు దూరంగా ఉంటారు.

ఆవరణములో అడ్డుతెర అనేది ఉండదు. అక్కడ చుట్టు ఉన్న శబ్దాలు వినబడతాయి. ఆత్మమండలములో అక్కడే మనం జీవిస్తుఉంటే, గొడపైనుంచి వస్తున్న శత్రువు యొక్క అగ్ని బాగ్ని బాణాలనుండి మనకు కాపుదల ఉండదు.

## పాపము ఉరించి గ్రహింపు కలిగి ఉండుట :

ప్రమాద కరమైన లోకానికి దగ్గరగా జీవించాని అనుకునేవారికి ఈ లోకం యొక్క హానికరమైన శోధన చెడు ప్రభావము, నాశనము చెందుటకు లోనవుతారు. వారు లోకంలో పడిపోవుటగాని వెనుకకు వెళ్ళుట గాని జరుగుతుంది.

## దహన బలిపీఠం :

బయట ఆవరణములో యిత్తడితో చేయబడిన గంగాళము మరియు బలిపీఠము ఉంటంది. యిత్తడి పాపము వలన కలుగు న్యాయ తీర్పును గురించి మాట్లాడుతుంది.

యిత్తడి బలి పీఠం మీద దహనబలి, సమాధానబలి, పాపపరిహారార్థ బలిని అర్పిస్తారు. నజరేయుడైన యేసు క్రీస్తు ప్రభువు మన పాపమువలన కలుగు న్యాయ తీర్పును ఆయన తనమీదవేసుకున్నారు.

## యిత్తడి గంగాళము :

యిత్తడి గంగాళము అనేది ఆచార సంబంధమైన శుద్ధీకరణకు ఉపయోగిస్తారు. అదిమనలను శుద్ధికరించే యేసు క్రీస్తు రక్తానికి సాదృశ్యము

***(1 యోహాను 1:9).***

పాపం దేవుని సన్నిధిలోనికి ప్రవేశించలేదు కాబట్టి మనం పరిశుద్ధ స్థలంలోనికి వెళ్ళుటకు ఇవి చాలా ప్రాముఖ్యం. ఎదైనప్పటికి మనం ఆత్మీయముగా ఆవరణములోనిలిచిపోవుటకు పాపం మరియు న్యాయతీర్పు యొక్క నిరంతర గ్రహింపు గలిగి ఉండాలి. దేవుడు మనలను ఆవరణములో నుండి ముందుకు వెళ్ళి జీవించె క్రైస్తవులుగా ఉండాలని ఆశపడుతున్నారు. ఆయన మనలను లోతైన సంబంధము ఉండే చోటున జీవించాలని ఆశపడుచున్నారు.

సొదొమాకు దగ్గరగా జీవించాలని అనుకున్నలతు ఆవరణములో జీవించు క్రైస్తవులకు సాదృశ్యము.

***ఆది 13:12,13.***

వాళ్ళ సాతాను చేత సులువుగా శోధించబడి బాధించబడతారు. వాళ్ళ ఆత్మీయ జీవితము ఎప్పుడు బలహీనంగా ముందుకు వెళ్ళక అక్కడే శక్తిహీనగా ఉంటుంది. వారు ఎప్పుడు ఓడిపోయిన జీవితాన్ని జీవిస్తారు.

అయినప్పటికి దేవుడు ఆవరణము నుండి లోపలికి ప్రవేశించి దేవునితో లోతైన సంబంధము మరియు సహవాసం కలిగి ఉండటానికి సమస్తాన్ని సిద్ధపరచారు.

## పరిశుద్ధ స్థలం :

పాతనిబంధన కాలంలో యాజకులు అనుదినం పరిచర్య చేయుటకు, పరిశుద్ధ స్థలంలోనికి ప్రవేశించెవారు. విశ్వాసులమైన మనం యాజకులవలె అనుదినం పరిశుద్ధస్థలం లోనికి ప్రవేశించి దేవునికి పరిచర్య చేయాలి.

***అపొస్తులు 13:2.***

వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మనేను బర్నబాను సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను.

పరిశుద్ధ స్థలం అనేది కప్పబడుటకు నిర్దోషమైన పశువులు వధించబడి వాటి చర్మంతో పరిశుద్ధ స్థలం కప్పబడినది. విశ్వాసులమైన మనం క్రీస్తు యేసు రక్తం ద్వారా కప్పబడిన స్థలమును కలిగి ఉన్నాము. గొర్రె పిల్లయైన క్రీస్తు యేసు రక్తం సర్వలోకపు మానవుల పాపాన్ని తీసివేస్తుంది.

### పరిశుద్ధాత్మ గురించి నిరంతర గ్రహింపు కలిగి ఉండుట :

పరిశుద్ధ స్థలంలో ఉండుట అంటే వెలుపల లోకములోనున్న శబ్దాలు వినబడని సురక్షితమైన స్థలం ఇది. ఈ స్థలంలో దేవుని స్వరం వినుట చాలా సులభము.

### బంగారపు దీప స్తంభము, సముకపు రొట్టెల బల్ల, దూపవేదిక :

పరిశుద్ధ స్థలంలో దేవుడు యిచ్చిన ప్రణాళికను బట్టి మూడు వస్తువులు ఉంటాయి. యివి అన్ని ఆత్మీయ అర్ధంతో కూడిన ప్రత్యక్షతను మనకు తెలియ చేస్తుంది.

బంగారు దీపవృక్షం అనుదినం తాజానూనెతో నింపబడుతుంది. ఇది అనుదినం మన జీవితములో నింపుకొవలసిన పరిశుద్ధాత్మ అనే నూనెకు సాదృశ్యముగా ఉంది. ఇక్కడ ప్రకృతి సంబంధమైన వెలుగుకు బదులుగా పరిశుద్ధాత్మ వెలుగు ప్రకాశిస్తుంది. పరిశుద్ధ స్థలంలో ఉన్నామంటే పరిశుద్ధాత్మతో లోతైన సహవాసం గలిగి ఉన్నామని అర్ధం.

## అతి పరిశుద్ధ స్థలం :

### నిబంధన మందసం :

దేవుని సింహాసనము సూచిస్తూ, నిబంధన మందసము అతిపరిశుద్ధ స్థలంలో ఉంచబడినది. అతి పరిశుద్ధ స్థలంలో ఉన్నమంటే తండ్రియైన దేవుని సింహాసనము దగ్గర ఉన్నట్లే, అతి పరిశుద్ధ స్థలంలో మనం సమృద్ధి అయిన జీవాన్ని అర్ధవంతమైన, పునరుత్థానం చెందిన, జోయే (20ఎ) మరియు మహిమతో నిండిన జీవితాన్ని అనుభవిస్తాము.

### నిరంతరం దేవుని యొక్క గ్రహింపు గలిగి ఉండాలి :

అతి పరిశుద్ధ స్థలంలో మనం సంపూర్ణముగా దేవుడు అంటే ఎవరు మరియు ఆయన గురించి

గ్రహింపు గలిగి ఉంటాము. ఇక్కడ మనం ఆత్మమండలములో ఆత్మీయ యింద్రియాలతో పనిచేస్తాము.

***హెబ్రి 5:14; 6:1.***

అతిపరిశుద్ధ స్థలంలో ఉండుట అంటే దేవుని వద్ద నుంచి స్వయంగా వెల్లడిఅయ్యే అధికమైన మహిమ మేఘముతో కప్పబడుటయే. ప్రత్యక్ష గుడారము పని పూర్త అయిన తరువాత నిబంధన మందసము లోపలికి తీసుకొని రాబడినది.

***నిర్గమ 40:34-37.***

అతి పరిశుద్ధ స్థలంలో ఉండుట ంటే అది భూమి మీద సింహాసనాసీనుడు అయిన దేవుని మహిమను చూపించు చున్నది. ఆ అద్భుతమైన దేవుని సన్నిధితో లోతైన సంబంధము కలిగి ఉ ండుటయే, అతిపరిశుద్ధ స్థలంలో జీవించడము. ఇది అసాధారణమైన మహిమా వాతావరణముతో నిండిన తెరువబడిన పరలోకము దేవదూతలు పనిచేయు అద్భుతమైన మహిమ మండలములోనికి ప్రవేశించుటయే.

## అతి పరిశుద్ధ స్థలంలోనికి మార్గం :

సంవత్సరమునకు ఒక సారి ప్రాయశ్చిత్తా దినంనాడు ప్రధాన యాజకుడు అతిపరిశుద్ధ స్థలంలోనికి వెళ్ళేదరు. ఇది ఒక అద్భుతమైన ధన్యత. అతి పరిశుద్ధ స్థలంలో ఉండుట అంటే దేవుని సింహాసన గదియందు ఆయన మహిమ వెల్లడి అవుతున్న స్థలంలో ఉండుటయే. పాపం దేవుని సన్నిధిలోనికి ప్రవేశించలేదు గాబట్టి ప్రధాన యాజకుడు అతిపరిశుద్ధ స్థలంలోనికి ప్రవేశించకముందు ఎవిధమైన పాపం లేకుండ ఉండుట అవశ్యము.

పరిశుద్ధ స్థలాన్ని మరియు అతి పరిశుద్ధ స్థలాన్ని వేరుచేయు తెరఎదుట నిలువబడినప్పుడు యేసుక్రీస్తుకు సాదృశ్యముగా ఉన్న నిర్దోషమైన గొఱ్ఱెపిల్ల యొక్క రక్తంను చిందించాలి. అతని చేతిలో రక్తం ఉన్న పాత్ర, యిసోపు, దూప పాత్ర, దూపద్రవ్యము, బలిపీఠం మీదనుంచి తీయబడిన నిప్పులు ఉంటాయి. అతడు ఆ తెర ముందు నిలువబడతాడు, అది పైనుండి క్రిందవరకు ఈ గొడవైపునుంచి, ఆ గోడ చివరి వైపు వరకు ఉంటుంది. చరిత్ర కారులు అదిచాలమందముగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ప్రధానయాజకుడు లోపలికి వెళ్ళవలసిన సమయము ఆసన్నమైనది. గాని ఆ తెరకు ద్వారము అనేది లేదు మరిఅలాంటప్పుడు ప్రధాన యాజకుడు ఎలా వెళ్ళగలడు. ఈ ప్రశ్నగురించి హెబ్రీ గ్రంథ కర్త ఈ విధముగా వ్రాసారు :

***(హెబ్రీ 9:6-9).***

మొదటి ప్రత్యక్ష గుడారము ఉన్న కాలం అంటిలో ఆ ప్రవేశ మార్గం ప్రధాన యాజకునికి తప్ప మరి ఎవరికి బయలు పరచబడలేదు. ఇది నేటికి కూడ ఒక సాదృశ్యముగా ఉంది. మనం ఆ తెరను దాటుకొని అద్భుతమైన మహిమ ప్రశన్నత కలిగిన దేవుని సింహాసన గదికి ఏవిధముగా ప్రవేశించాలో అనుదానికి సాదృశ్యముగా ఉంది.

లోపల ఆవరణము లోనికి ఏవిధముగా ఆత్మీలోకొనిపోవాలో అనేవిషయాన్ని ప్రవక్తయైన యెహెజ్కేలు వ్రాసారు.

***(యెహెజ్కేలు 43:5).***

ఇది పరిశుద్ధాత్మ దేవుని యొక్క అద్భుతమైన, అసాధారణమైన కార్యం. గాజా ఎడారిలో నపుంసకునికి బాప్తిస్మంయిచ్చిన తరువాత (ఐతియొపీయుల ఆర్థిక మంత్రి) ఫిలిప్పు ఈ అనుభవాన్ని

అనుభవించాడు. ఆకస్మాత్తుగా తన మట్టుకు తాను ఎన్నొమైళ్ళ దూరంలోనున్న, ఆజాతు పట్టణములో తన్ను తాను కనుగొన్నడు.

*అపొస్తు 8:38-40.*

ఇది పరిశుద్ధస్థలం అనేది తండ్రి సింహాసన గదిని మరియు ఆయనను హృదయపూర్వకముగా లోతైన స్థలాన్ని చూపించుచున్నది.

## మనం ప్రవేశించగలము : యోహాను 4:23-24 :

విశ్వాసులమైన మనం కూడా యాజకులవలె తండ్రియైన దేవున్ని ఆత్మతో సత్యంతో ఆరాధించాలి. ఈ అత్యున్నతమైన లోతైన ఆరాధన ఆత్మమండలము లోనే జరుగుతుంది. దేవుడు మనకు చేసిన ప్రతిదాని కొరకు మనం ఆయనను స్తుతించుచుండగా ఆస్తుతుల గుమ్మముల ద్వారా మనం లోనికి ప్రవేశిస్తాం. అప్పుడప్పుడు అకస్మత్తుగా దేవుని ఆత్మ మనలోను పైకిఎత్తి ఆ తెరలోనుండి మనలను ప్రవేశింపచేస్తుంది. ఈ స్థలంలో మనం తండ్రియైన దేవుడు ఏమై ఉన్నాడో దానిని బట్టి ఆయనను ఆత్మతోను, సత్యం తోను ఆరాధన చేస్తాం.

*(హెబ్రీ 10:19-22).*

మనం ఆస్థలానికి అప్పుడప్పుడు వెళ్ళి వచ్చే వారుగా ఉండకూడదు గాని నిత్యం అద్భుతమైన దేవుని ప్రసన్నత యందు జీవించాలి.

## బంగారు దూప వేధిక :

దేవుడు మనలను తన మహిమలోనికి కొనిపోవుటకు ఆఖరి మెట్టు యొక్క ప్రవచనాత్మక మర్మమే బంగారు దూపవేదిక. దేవుడు మోషేకి ఇచ్చిన ఆజ్ఞలను బట్టి ఈ బంగారు దూపవేధిక పరిశుద్ధ స్థలంలో అతి పరిశుద్ధ స్థలంనకు ముందు తెరవెలుపల నిబంధన మందసమునకు దగ్గరలో ఉంటుంది. ఇది ప్రార్ధన మరియు ఆరాధన కోసం మాట్లాడుతుంది.

*నిర్గమ 30:11,*

*నిర్గమ 6-8.*

ఈ దూపవేదిక అనేది దేవుని సింహాసనము ముందు న్న బంగారపు బలిపీఠమును చూపించుచున్నది.

*ప్రకటన 8:3.*

దూపవేదిక యిప్పుడు కదిలించబడినది :

ఇప్పుడు ఆ బంగారు దూపవేదిక అతి పరిశుద్ధ స్థలంలో ఉందని హెబ్రీ గ్రంథ కర్త తెలియచేసారు. లోతైన ఆరాధన మరియు విజ్ఞాపన ప్రార్ధన ప్రతి ఫలంగా మనం దేవుని సన్నిధి లోనికి సంపూర్ణముగా కొనిపోబడుచున్నాం

*(హెబ్రీ 9:2-4).*

పరిశుద్ధ స్థలంలో మరియు అతిపరిశుద్ధ స్థలంలో వస్తువుల యొక్క అమరికను బట్టి మనం ఈ అంత్యకాలంలో దేవుని యొక్క ప్రవచనాత్మక ప్రత్యక్షతలను చూడగలం.

దేవుని యొక్క చివరి పని అతిపరిశుద్ధ స్థలంలో నిబంధన మందసము ద్వారా బయలు పరచబడినది. ఇది పరిశుద్ధతతో శక్తితోను మరియు మహిమతో కూడుకొనిన పని. ఈ పనిని దాటవేస్తు మరొక దేవుని పనిలో అతిపరిశుద్ధ స్థలంలోనికి కొనిపోబడతాం.

బంగారు దూపవేదిక అమర్చబడిన స్థానంను బట్టి (పరిశుద్ధ స్థలంలో తెరకు వెలుపల అతి పరిశుద్ధ స్థలంలో ఉన్న నిబంధన మందసమునకు దగ్గరగా) దేవుని యొక్క ఈ ప్రత్యక్షతను మనం కనుగొంటాం.

ఈ బంగారు రూపనివేదిక మనలను అంతకంటే అధికమైన మండలములోనికి, ఆ తెరను దాటి అతిపరిశుద్ధ స్థలంలోనికి కొనిపోతుంది. ఇది స్తుతి ఆరాధన మరియు విజ్ఞాపన గురించి మాట్లాడుతుంది.

***ప్రకటన 5:8.***

సితార మరియు దూపవేదిక నుంచి విడుదల అవుతున్న దూపం లోతైన స్తుతి ఆరాధన మరియు ప్రార్ధనను చూపించు చున్నది

***ప్రకటన 8:3,4.***

ప్రవచనాత్మకస్తుతి ఆరాధన మరియు ప్రార్ధన మనలను అతిపరిశుద్ధ స్థలంలో ఉన్న మహిమ మండలములోనికి అనగా దేవుని సింహాసనము దగ్గర ఉన్న అత్యధిక మహిమలోనికి కొనిపోతుంది. మన యొక్క స్తుతి ఆరాధన మరియు ప్రార్ధన దేవునికి యింపైన బలివలె ఆయన వద్దకు వెళ్ళినప్పుడు మనం మహిమ మండలము లోనికి కొనిపోబడతాం. మనకు తెలియని విషయాలు కూడ ప్రార్ధన చేస్తుఉంటాం. ప్రవచనాత్మక ఆరాధనలో మనకు వచ్చె (ఆలపించె) దేవుని పాటలను అత్యున్నతమైన ప్రసన్నత గలిగిన మహిమ మండలములోనికి కొనిపోతాది.

బంగారు దూప వేదిక (ప్రార్ధన, స్తుతి, ఆరాధన) ద్వారా మనం అత్యున్నతమైన అతి పరిశుద్ధ స్థలంలోనికి కొనిపోబడతాం. పరిశుద్ధ స్థలంలో నిబంధన మందసంనకు దగ్గరగా మనం ప్రారంభించిన ఈ పరిచర్య మనలను తెర వెలుపలికి కొనిపోతుంది.

అంత్యదినములలో కరుణను అందించు ఆత్మను మరియు విజ్ఞాపన ఆత్మను దేవుడు కుమ్మరిస్తాడు.

***జకర్యా 12:10.***

దేవదూతలు మన యొక్క ప్రార్ధన మరియు ఆరాధనలో క్రియాశీలకంగా పాలుపొంపులు పొందుకొని, దేవుని మహిమ బయలుపరచబడి ప్రత్యక్షమగుటకు మార్గం సిద్ధపరచబడుతుంది.

## మహిమ లోనికి ప్రవేశించుట ః

## ప్రార్ధన ః

***(2 దిన 7:1, 12)***

ప్రార్ధన మరియు ఆరాధన మహిమ లోనికి మార్గం చూపించుచున్నది.

***లూకా 9:28, 29.***

### ఆరాధన :

***2 దిన 5:12-14***

ఆరాధన మనలను తెరను దాటించి దేవుని మహిమగల సన్నిధిలోనికి కొనిపోతుంది.

### ప్రవచనాత్మక ప్రార్ధన మరియు ఆరాధన ః

మనయొక్క ప్రార్ధన మరియు ఆరాధన దేవుని యొద్దకు యింపైన బలిగాచేరినప్పుడు మనం ఆత్మ మండలములోనికి కొనిపోబడతాం. మనం మనుపు ఎన్నడును చేయని ప్రార్ధన చేస్తున్నట్లుగా వింటాం ప్రవచనాత్మక ఆరాధనలో మనం పాడుచున్న ప్రభువుయొక్క పాట మనలను అత్యధికమైన దేవుని ప్రసన్నత మరియు మహిమలోనికి కొనిపోతుంది.

### ఆయన సన్నిధిలో తడిచి ముద్ద అగుట ః

దేవుని సన్నిధిలో మనం సమయాన్ని గడిపి తడిచి ముద్ద అవుతున్నప్పుడు మన ఆత్మశక్తి బలం పొంది పునర్ జీవము పొందుతుంది మనం ఆయన సన్నిధిలో ఎక్కువ సమయాన్ని గడుపుచు ఆయన మహిమగల సన్నిధిలో తడిచి ముద్ద అవ్వాలి.

ఈ కారణమును బట్టి ఆది అపొస్తులులు ఏమన్నారు అంటే

***(అపొస్తు. 6:4).***

కృతజ్ఞత స్తుతులు చెల్లించుచూ, వాక్యన్ని చదివి ధ్యానిస్తు ప్రార్ధనలో మన ఆత్మలో పరిశోధించుకుంటు పాపాలను ఒప్పుకొని పశ్చాతాపపడి, విజ్ఞాపణ ప్రార్ధన పొందుకుంటు ఎక్కువ సమయము ఆరాధనలో గడుపుచు దేవునితో మన సమయాన్ని గడపవచ్చు.

దేవుడు తన వాక్కు ద్వారా మనతో మాట్లాడతాడు. నీవు "రేమా" వాక్కును పొందుకున్నప్పుడు నీవు కొంత సమయాన్ని తీసుకొని దానిని ధ్యానించి ప్రార్ధనలో ఎక్కువ సమయము గడుపుతూ, ఆ వాక్కుని నీ యొక్క జీవితములొనికి మరియు పరిచర్యలోనికి సరియైన విధానంలో అనువదించుకో.

### ఇది క్రమ బద్ధమైనది ః

విశ్వాసంతో మన యొక్క ఆత్మీయ నడక దేవునితో మనం గడిపే సమయము మరియు సంబంధము క్రమ బద్ధమైనది.

### ఆయనే మార్గం, సత్యం, జీవం ః

***యోహాను 14:6***

మార్గం ః బయట ఉన్న ఆ ఆవరణమే ఆ మార్గము అదే యేసయ్యతో మనకు ఉన్న సంబంధము.

### సత్యం ః

పరిశుద్ధ స్థలమే ఆ సత్యం. అంటే పరిశుద్ధాత్మ దేవునితో సంబందము.

***1 యోహాను 5:6;***

*కీర్తన 51:6*

ఇక్కడ పరిశుద్ధాత్మ దేవునితో సంబంధము కలిగి ఉండాలి.

**జీవం :**

అతి పరిశుద్ధ స్థలమే జీవము, తండ్రియైన దేవునితో సంబంధము కలిగి ఉండుట.

*హెబ్రీ 10:19;*

*యోహాను 4:23, 24.*

అతి పరిశుద్ధ స్థలంలో ఉండుట అంటే తండ్రియైన దువనితో సత్ సంబందము మరియు లోతైన సహవాసం కలిగి ఉండుట.

### పాపంను గురించి గ్రహింపు, పరిశుద్ధాత్మను గురించిన గ్రహింపు మరియు దేవుని గురించిన గ్రహింపు :

ఒక క్రొత్త విశ్వాసిగా మనం మన గతకాలపు పాపం యొక్క గ్రహింపును కలిగి ఉంటాము. కొన్ని సందర్భాలలో మరల తిరిగి వెనుకకు వెళ్ళాలనే అశను గలిగి ఉంటాము.

మనం పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందుకొన్న సమయములో కూడ మన కొరకు మన ఆశలు మరియు అవసరాల కొరకు గ్రహింపును గలిగి ఉంటాము. దానితో పాటు మన లోపల ఉన్న దేవుని శక్తిని గురించిన అవగాహన కూడ గలిగి ఉంటాము.

గాని అంతకన్న ఉన్నతమైన స్థానమైన దేవుని సన్నిధి అనే స్థితి ఉంది. ఈ యొక్క స్థితిలో మనలను మనం మరచిపోయి దేవుని మీద దృష్టి పెడతాము.

### కుమారుని గురించిన ప్రత్యేక్షత పరిశుద్ధాత్మను గురించిన ప్రత్యక్షత, తండ్రిని గురించిన ప్రత్యక్షత :

మనం ప్రభువుతో నడిచె కొలది దేవుని గురించిన క్రమమైన ప్రత్యక్షతను కలిగి ఉంటాము.

### మంచి మేలైనది మరి శ్రేష్ఠమైనది :

రక్షణ పొందుట మంచిది పరివుద్ధాత్మ బాప్తిస్మం పొందుట మేలైనది, గాని దేవుని మహిమగల సన్నిధిలోనికి ప్రవేశించి ఆ మహిమలో జీవించుట మరి శ్రేష్ఠమైనది.

మనం యేసుక్రీస్తుతో కలిగిన సంబంధము నుండి పరిశుద్ధాత్మ దేవునితో సంబందము కలిగి ఉండుటకు ముందుకు వెళ్ళేదము  మనం తండ్రియైన దేవుని ఆత్మతో మరియు సత్యంతో ఆరాధించుచుండగా అక్కడ నుండి నిత్యం తండ్రియైన దేవుని మహిమలో జీవించె స్థితికి వెళ్ళేదము.

## శరీరము ప్రాణం, మరియు ఆత్మ :

**1 థెస్స లోని 5:23**

**శరీరము :**

శరీరము అనేది ఈ లోకాన్ని గ్రహించగలిగిన భాగంగా మరియు భౌతికమైనది. ఇది పంచేంద్రియాలతో గలిగిన జ్ఞానంను గలిగి ఉండి నిత్యం శరీరక కోరికలతో ఆధిపత్యం చేయబడుతుంది.

***1 కొరింథి 3:1-3,***

***గలతీ 5:16, 17.***

**ప్రాణం :**

ప్రాణం అనేది మనలో స్వకీయ గ్రహింపుగలిగిన భాగం స్వచిత్తం, తెలివి మరియు భావోద్రేకాలు గలిగి ఉంటాది. ఇది స్వకీయ గ్రహింపు గలిగి ఉండి ప్రాణముచేత ఆదిపత్యం చేయబడుతుంది. ప్రాణమనేది తనకు తానే కేంద్రముగా ఉండి దేవుని ఆరాధించలేదు

***(యహాను 4:24);***

***(రోమా 12:2).***

**ఆత్మ :**

మనలో దేవుని యొక్క గ్రహింపు గలిగి ఆత్మ మండలమునకు బహు దగ్గరగా జీవించు భాగమిది. ఆత్మ చేతనడిపించబడే జీవితము సంపూర్ణముగా దేవుని యొక్క కృప, ఉద్దేశము మరియు శక్తితో నింపబడి బహు అందముగా ఉంటుంది.

***(ఎఫెసీ 3:16-19)***

***(హెబ్రీ 6:1)***

***(మత్తయి 5:48)***

సంపూర్ణత పూర్ణముగా లేక పరిపక్వత గలిగి) వైపు వాళ్ళంటే అతి పరిశుద్ధ స్థలంలో ఉన్న (దేవుని సింహాసనము ఉండే స్థలం) సంపూర్ణత వైపు నమీపముగా వెళ్ళాలి. ఆయన పరిశుద్ధత యందు, వ్యక్తిత్వము నందు, గుణలక్షణాలయందు ప్రేమ, బుద్ధి జ్ఞానంలు, శక్తి మరియు ఆయన మార్గములన్నిటియందు పరిపూర్ణమైనవాడు. ఆయన యొక్క సన్నిధిలో మనం ఆయన రూపంలోనికి మార్చబడతాము. ఆయన యొక్క సన్నిధిలో మనం నిలచి వేచిఉంటుండగా ఆయన యొక్క జీవం మరియు గుణలక్షణాలు మన లోనికి ఆపాదించబడతాయి.

## దేవుని మంచి చిత్తం అంగీకరయోగ్యమైన దేవుని చిత్తం సంపూర్ణ (పరిపూర్ణ) మైన దేవుని చిత్తం.

***(రోమా 12:2)***

**మంచిది :**

ఆవరణములో జీవించుటకు నిశ్చయించుకొన్న జనులు దేవునియొక్క అనుమతితో కూడిన చిత్తంలో జీవించుచున్నారు. వారు దేవుని యొక్క చిత్తంలో కేంద్రానికి బహుదూరంగా సరిహద్దుల లోపల జీవించుచున్నారు. వారికి దేవుడు రక్షకుడిగా తెలుసు గాని ప్రభువుగా తెలియదు. వారికి

దేవుని ఆశీర్వాదాలు కావాలిగాని, ఈ లోక విషయాల కొరకు ఆతృత పడుతు ఉంటారు. వారు యిద్దరు యాజమానులకు పరిచర్య (దాసులు) చేస్తున్నారు.

### అంగీకరించబడినది ః

అంగీకరించబడిన దేవుని చిత్తనికి మరి ఎక్కువ నెరవేర్పు ఉన్న సంపూర్ణమైన దేవుని చిత్తం చేయుస్థాయిఉన్న తక్కువ. ఇక్కడ మనం దేవుని మహిమను కోల్పొవు చున్నాం.

***(రోమా 3:23).***

### సంపూర్ణమైన దేవుని చిత్తం ః

సంపూర్ణమైన దేవుని చిత్తం అంటే దేవుని యిష్ట ప్రకారము ఆయన చిత్తంలో కేంద్రముగా ఉండుటయే

***(లూకా 11:2)***

***(యోహాను 4:34)***

***(కీర్తన 43:10).***

ప్రారంభ అనుభవము, కొద్దిపాటి అనుభవము (లోతైన) సంపూర్ణమైన అనుభవముః

***ఎఫెసీ 3:19; 4:13.***

### ముప్పదంతలు, అరువదంతలు, నూరంతలు ః

మనం ఫలించె నూతనమైన స్థాయిలోకి వస్తాం

***(మత్తయి 13:23)***

***ఎఫెసీ 1:3)***

***(కీర్తన 1:3)***

## ముగింపు ః

మనం లోక సంబంధమైన విశ్రమము నుండి ప్రాణాత్మలోనికి అక్కడ నుంచి పరిశుద్ధమైన ఆత్మలోనికి అక్కడనుండి ప్రకృతి సంబంధముగా వెలిగించబడి ఆత్మ సంబంధముగా వెలిగించబడి దేవుని మహిమలోనికి అరుపు వినబడునంత దూరము నుండి ప్రారంభమై మాట్లాడే దూరంనకు వెళ్ళి అక్కడ నుండి రహస్యముగా గుసుగుసలాడే సమీప స్థలంనకు వెళ్ళెదము.

అది నిన్న నేడు నిరంతము ఉంటాది. విశ్వాసి యొక్క అభిషేకంనుంచి యాజకుని అభిషేకములోనికి అక్కడనుంచి రాజరికపు అభిషేకములోనికి.

ఆయన సన్నిధిలో ప్రారంభమై బలమైన ప్రసన్నతలొకి అక్కడనుంచి ఆయన మహిమ లోనికి వెళ్ళెదము.

నేడు ప్రభువుతో మన నడక ఏదైనప్పటికి యింక వెళ్ళుటకు చాల దూరం ఉంది. దేవునితో మనకు ఉన్న సంబంధము క్రమముగా ఎదుగుచుఉండెది. మనం మహిమలోనుండి అధికమైన మహిమ లోనికి వెళ్ళగలము.

## నీ పునరాలోచనకై కొన్ని ప్రశ్నలుః

1. మోషే యొక్క ప్రత్యక్ష గుడారాన్ని మీ యొక్క సొంత మాటలలో వివరించండి స్తుతి ఆరాధనకు అదేవిధముగా సంబంధించినది?
2. మోషే యొక్క ప్రత్యక్షపు గుడారములలో క్రమబద్ధముగా వెళ్ళె 4 విషయాలను వివరించండి. అది నీకు అన్వయించుకొని నీకు ఏవిధముగా సరిపోతాదో వివరించండి.

# 4వ పాఠము

శత్రువైన సాతాను అనేకమంది కళ్ళకు చీకటి అనే తెరను కప్పి, వాళ్ళ కళ్ళకు గ్రుడ్డి తనం కలుగ చేసి సువార్త వెలుగుతో ఉన్న క్రీస్తు మహిమను చూడకుండ చేయుట ద్వారా అనేకులు దేవుని మహిమను వెళ్ళడి అగుటను అనుభవించలేకపోయిరి.

## సాతాను చేత పంపబడి :

***2 కొరింథీ 4:3,4***

3 మా సువార్త మరుగుచేయబడిన యెడల నశించుచున్నవారి విషయములోనే మరుగుచేయ బడియున్నది.

4 దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకా శింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైనవారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగ జేసెను. కప్పివేయుట అనేది లూసిఫర్ యొక్క ప్రధానమైన స్వభావము.

***యెహెజ్కేలు 28:14.***

అభి షేకము నొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి అందుకే నేను నిన్ను నియమించితిని. దేవునికి ప్రతిష్ఠింపబడిన పర్వతముమీద నీవుంటివి, కాలుచున్న రాళ్లమధ్యను నీవు సంచరించుచుంటివి.

లూసిఫర్ తిరుగుబాటు చేయక ముందు అతడు దేవుని చేత ఆయనకు సమీపముగా ఉండుటకు ఎన్నుకోబడ్డాడు. నిబంధన మందసముపైన కెరూబులు తమ రెక్కలను చాపి కరుణ పీఠమును కప్పుచున్నవి. అవి మహిమను కప్పుచున్నవి. పడిపోయిన లూసిఫర్ కూడ, కప్పటమే ప్రధానపనిగా కలిగి ఉంది. ఇప్పుడు చీకటిలో నడుచుచున్న వారికి సువార్త వెలుగులో ఉన్న క్రీస్తు మహిమ ద్వారా విడుదల పొందకుండ ఆత్మీయ అంధకారమనే ముసుగుతో, ప్రజల యొక్క మనో నేత్రంలను కప్పుటయే సాతాను ముఖ్య ఉద్దేశం.

## సంపూర్ణ ఆత్మీయ అంధకారం :

నేడు అనేకులు ఆత్మీయముగా సంపూర్ణ అంధకార స్థితిని అనుభవిస్తు, వాళ్ళపైనున్న పరలోకం యిత్తడితో చేయబడినట్లుగా భావించుచున్నారు.

***యెషయా 60:2;***

***ద్వితీయోప 28:23.***

అనేక మంది సువార్త వెలుగులో ఉన్న క్రీస్తు మాట్లాడుచు వారిపై ప్రకాశించాలని యెషయా

ప్రవక్తవలె విలపించుచున్నారు.

*యెషయా 62:1,2:1*

సీయోను నీతి సూర్యకాంతివలె కనబడువరకు దాని రక్షణ దీపమువలె వెలుగుచుండువరకు సీయోను పక్షమందు నేను మౌనముగా ఉండను యెరూషలేము పక్షమందు నేను ఊరకుండను.

2 జనములు నీ నీతిని కనుగొనును రాజులందరు నీ మహిమను చూచెదరు యెహోవా నియమింపబోవు క్రొత్తపేరు నీకు పెట్ట బడును.

*యెషయా64:1-3 1*

గగనము చీల్చుకొని నీవు దిగివచ్చెదవు గాక నీ సన్నిధిని పర్వతములు తత్తరిల్లును గాక.

2 నీ శత్రువులకు నీ నామమును తెలియజేయుటకై అగ్ని గచ్చపొదలను కాల్చురీతిగాను అగ్ని నీళ్లను పొంగజేయురీతిగాను నీవు దిగివచ్చెదవు గాక.

3 జరుగునని మేమనుకొనని భయంకరమైన క్రియలు నీవు చేయగా అన్యజనులు నీ సన్నిధిని కలవరపడుదురు గాక నీవు దిగివచ్చెదవు గాక నీ సన్నిధిని పర్వతములు తత్తరిల్లునుగాక.

## విడుదల వాగ్ధానము చేయబడినది :

దేవుడు తన మహిమతో విడుదల కలుగ చేస్తాను అని వాగ్ధానం చేసారు. యెషయా 25:7;సమస్తజనముల ముఖములను కప్పుచున్న ముసుకును సమస్త జనములమీద పరచబడిన తెరను ఈ పర్వతము మీద ఆయన తీసివేయును

*యెషయా 60:1-5;*

1 నీకు వెలుగు వచ్చియున్నది, లెమ్ము, తేజరిల్లుము యెహోవా మహిమ నీమీద ఉదయించెను.

2 చూడుము భూమిని చీకటి కమ్ముచున్నది కటికచీకటి జనములను కమ్ముచున్నది యెహోవా నీమీద ఉదయించుచున్నాడు ఆయన మహిమ నీమీద కనబడుచున్నది

3 జనములు నీ వెలుగునకు వచ్చెదరు రాజులు నీ ఉదయకాంతికి వచ్చెదరు.

4 కన్నులెత్తి చుట్టు చూడుము వీరందరు కూడుకొని నీయొద్దకు వచ్చుచున్నారు నీ కుమారులు దూరమునుండి వచ్చుచున్నారు నీ కుమార్తెలు చంకనెత్తబడి వచ్చుచున్నారు.

5 నీవు చూచి ప్రకాశింతువు నీ గుండె కొట్టుకొనుచు ఉప్పొంగును సముద్రవ్యాపారము నీ వైపు త్రిప్పబడును జనముల ఐశ్వర్యము నీయొద్దకు వచ్చును.

*హబక్కుకు 2:14.*

ఏలయనగా సముద్రము జలము లతో నిండియున్నట్టు భూమి యెహోవా మాహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుండును.

## విడుదలనిచ్చు ప్రభువు :

ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే విడుదల కలిగి దేవుని మహిమ వెళ్ళడి అయ్యేవరకు మనం వేచి

ఉండాలి లేదా యేసుక్రీస్తు అనుచరులుగా అద్భుతమైన దేవుని మహిమ వెళ్ళడి అయితే మనం అనుభవించుటకు మనం ఏమైన చేయగలమా?

ముందుగా మనం మన దేవుడు విడుదలనిచ్చు ప్రభువు అని తెలుసుకోవాలి.

### దావీదు విడుదల :

మూడవసారి అభిషేకించబడినప్పడు : 3వ సారి దావీదు అత్యున్నతమైన అభిషేకాన్ని పొందుకున్నప్పడు శత్రువు దావీదును ఎదుర్కొంటు వచ్చాడు.

### దావీదుకు 3 రకాల అభిషేకములు :

1. రాజుగా అభిషేకించబడెను

2. యూదావారి మీద రాజుగా అభిషేకించబడెను

3. అత్యున్నతముగా ఇశ్రాయేలీయులు అందరి మీద రాజుగా అభిషేకించబడెను

ఒక యవనస్థుడుగా ఉన్న దావీదును సమూయేలు రాజుగా ఉండుటకు అభిషేకించెను. తరువాత యూదావారి మీద రాజుగా అభిషేకించబడినాడు, తరువాత ఈ అధ్యాయములో అతడు 3వ సారి అత్యున్నతమైన అభిషేకాన్ని పొందుకున్నాడు. అతడు ఇశ్రాయేలీయుల అందరిమీద రాజుగా ఉండుటకు అభిషేకించబడినాడు.

ప్రతి కాడిని విరగగొట్టుటకు దేవుడు ప్రజలపై ఉన్న అభిషేకముతో కూడిన శక్తి ఏమిటో శత్రువుకు బాగా తెలుసు.

***యెషయా 10:27.***

ఆ దినమున నీ భుజముమీదనుండి అతని బరువు తీసి వేయబడును. నీ మెడమీదనుండి అతని కాడి కొట్టివేయబడును నీవు బలిసినందున ఆ కాడి విరుగగొట్టబడును.

### శత్రువు వచ్చాడు :

శత్రువైన పిలిస్తీయుడు దావీదును ఎదుర్కొనుటకు బయలుదేరెను. అతడు ఆపుచేయజాలడని దావీదుకు తెలుసు.

***2 సమూయేలు 5:17-18***

17. జనులు ఇశ్రాయేలీయులమీద రాజుగా దావీదునకు పట్టాభిషేకము చేసిరని ఫిలిష్తీయులకు వినబడినప్పుడు దావీదును పట్టుకొనుటకై ఫిలిష్తీయులందరు వచ్చిరి. దావీదు ఆ వార్తవిని ప్రాకారస్థలమునకు వెళ్లిపోయెను. 18 ?ఫలిష్తీయులు దండెత్తివచ్చి రెఫాయీము లోయలో వ్యాపింపగా

### బయిల్పె రాజీము :

***2 సమూయేలు 5:19-20,***

19. దావీదునేను ఫిలిష్తీయుల కెదురుగా పోయెదనా? వారిని నా చేతికప్పగింతువా? అని యెహోవా యొద్దవిచారించినప్పుడుపొమ్ము,నిస్సందేహముగా వారిని నీ చేతికప్పగించుదునని

యెహెూవా సెలవిచ్చెను.

కాబట్టి దావీదు బయల్పెరాజీమునకు వచ్చి అచ్చట వారిని హతముచేసి, జలప్రవాహములు కొట్టుకొనిపోవునట్లు యెహెూవా నాశత్రువులను నా యెదుట నిలువకుండ నాశనము చేసెననుకొని ఆ స్థలమునకు బయల్పెరాజీమను పేరు పెట్టెను.

బయిల్పె రాజీము అనగా ప్రభువు విడుదల నిచ్చును. ప్రభువు యికను విడుదల నిచ్చు ప్రభువుగానే ఉన్నారు. మనం విదేయతతో మనం చేయవలసిన పనిని చేసినప్పుడు ప్రభువు ఆయన చేయవలసిన పనిని ఆయన చేస్తారు. నేడు అనేకమంది విధేయతతో మరియు విశ్వాసముతో తమ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు విడుదల పొంది రక్షణ పొందాలని ఆశతో ఎదురుచూస్తున్నారు. అనేక మంది వాళ్ళ ప్రాంతాలను బంధించిన అంధకార చీకటి దురాత్మ శక్తులను బంధించి ఆత్మీయ విడుదల కలుగచేయాలని ఎదురుచూస్తున్నారు. యింకను అనేక మంది వాళ్ళ సంబంధాలతో ఆరోగ్యము మరియు ఆర్థిక విషయాలలో విడుదల పొందాలని ఆశిస్తున్నారు. కాబట్టి ప్రభువును విడుదల నిచ్చు ప్రభువుగా తెలుసుకోవడము చాలా ప్రాముఖ్యము. మనం విధేయత గలిగి మన పనిని మనం చేస్తే ప్రభువు ప్రత్యక్షమై మనకు కావలసిన రీతిగా విడుదల అనుగ్రహిస్తారు.

## దానియేలు యొక్క విడుదల :

దానియేలు విడుదల కొరకు 21 రోజులు ఉపవాసముండి ప్రార్థించారు.

***దాని 10:1-3.***

1 పారసీకరాజగు కోరెషు పరిపాలన కాలములో మూడవ సంవత్సరమున బెల్తెషాజరు అను దానియేలునకు ఒక సంగతి బయలుపరచబడెను గొప్ప యుద్ధము జరుగు నన్న ఆ సంగతి నిజమే దానియేలు దాని గ్రహించెను అది దర్శనమువలన అతనికి తెలిసిన దాయెను.

2 ఆ దినముల యందు దానియేలను నేను మూడు వారములు దుఃఖ ప్రాప్తుడనైతిని.

3 మూడు వారములు గడచువరకు నేను సంతోషముగా భోజనము చేయలేకయుంటిని మాంసము గాని ద్రాక్షారసము గాని నా నోటిలోనికి రాలేదు, స్నానాభిషేకములను చేసికొనలేదు.

## దర్శనము వచ్చింది :

అప్పుడు దానియేలుకు విడుదల కలిగినది.

***దానియేలు 10:4-9 4***

మొదటి నెల యిరువది నాలుగవతేది నేను హిద్దెకెలను గొప్ప నది తీరమున ఉంటిని.

5 నేను కన్నులెత్తిచూడగా, నారబట్టలు ధరించుకొన్న యొకడు కనబడెను, అతడు నడుమున మేలిమి బంగారు నడికట్టు కట్టుకొనియుండెను.

6 అతని శరీరము రక్తవర్ణపు రాతివంటిది, అతని ముఖము మెరుపువలె ఉండెను, అతని కన్నులు జ్వాలామయమైన దీపములను, అతని భుజములును పాదములును తళతళలాడు ఇత్తడిని పోలియుండెను. అతని మాటల ధ్వని నరసమూహపు కంఠధ్వనివలె ఉండెను

7 దానియేలను నాకు ఈ దర్శ నము కలుగగా నాతోకూడనున్న మనుష్యులు దాని చూడలేదు గాని మిగుల భయాక్రాంతులై దాగుకొన వలెనని పారిపోయిరి.

8 నేను ఒంటరినై యా గొప్ప దర్శ నమును చూచితినిబీ చూచినందున నాలో బలమేమియు

లేకపోయెను, నా సొగసు వికారమాయెను, బలము నా యందు నిలువలేదు.

9 నేను అతని మాటలు వింటిని అతని మాటలు విని నేను నేలను సాష్టాంగపడి గాఢనిద్ర పొందినవాడనైతిని.

## విడుదల వచ్చింది :

దానియేలు మాటలను బట్టి అతడు ఉపవాసం ప్రారంభించిన మొదటి దినమే అతనికి విడుదల రావడము ప్రారంభమైనది అయినప్పటికి భూమి మీద దానియేలు చేయుచున్న పనిని బట్టి మరియు మాట్లాడే మాటలను బట్టి ఆత్మీయ మండలములో యుద్ధం ప్రారంభించబడినది. ప్రకృతి సంబంధముగా దానియేలు తన చుట్టు ఎటువంటి మార్పును 21వ రోజులవరకు చూడలేదు గాని ఆత్మ మండలములో బలమైన కార్యములు జరుగుచున్నాయి.

***దానియేలు 10:10-13.***

10 అప్పుడొకడు చేతితో నన్ను ముట్టి నా మోకాళ్లను అఱచేతులను నేలమోపి నన్ను నిలువ బెట్టి

11. దానియేలూ, నీవు బహు ప్రియుడవు గనుక నేను నీ యొద్దకు పంపబడితిని నీవు లేచి నిలువబడి నేను నీతో చెప్పుమాటలు తెలిసికొనుమనెను. అతడీమాటలు నాతో చెప్పగా నేను వణకుచు నిలువబడితిని.

12 అప్పు డతడుదానియేలూ, భయ పడకుము, నీవు తెలిసికొన వలెనని నీ మనస్సును అప్పగించి, దేవుని యెదుట నిన్ను తగ్గించుకొనిన ఆ మొదటి దినము మొదలుకొని నీవు చెప్పిన మాటలు వినబడినవి గనుక నీ మాటలనుబట్టి నేను వచ్చితిని

13 పారసీకుల రాజ్యాధిపతి ఇరువది యొక్క దినములు నన్ను ఎదిరించెను. ఇంక పారసీకుల రాజుల సముఖమున నేను నిలుచుచుండగా ప్రధానాధిపతులలో మిఖాయేలను ఒకడు నాకు సహాయము చేయవచ్చెను,

ప్రధాన దూతయైన మిఖాయేలు మరియు అతనితో కూడ ఉన్న దూతలు, దేవుని మీద తిరుగుబాటు చేసిన లూసిఫరును మరియు అతని అనుచరులను క్రిందకు పడద్రోసారు.

భూమిపైన దానియేలు చేయుచు మాట్లాడుచున్న దానిబట్టి మిఖాయేలు కనబడింది మరియు దానియేలు విడుదలను అనుభవించారు.

## యెహోషాపాతు విడుదల పొందుట :

లెక్కించలేనంత మంది శత్రువులతో చుట్టుముట్టబడినాడు : రాజైన యెహోషాపాతు మరియు యూదా ప్రజలందరు తమ మట్టుకు తాము లెక్కించలేనటువంటి శత్రువులు ఆయన అమోనీయులు, మోయాబీయులు మరియు శేయారు మన్యపువారును తమ నిరీక్షణ అంతటిని కోల్పొయారు.

***2 దినవృత్తాంతము 20:3-4 3***

అందుకు యెహోషాపాతు భయపడి యెహోవాయొద్ద విచారించుటకు మనస్సు నిలుపు కొని, యూదాయంతట ఉపవాసదినము ఆచరింపవలెనని చాటింపగా

4 యూదావారు యెహోవావలని సహాయ మును వేడుకొనుటకై కూడుకొనిరి, యెహోవాయొద్ద విచారించుటకు యూదా పట్టణములన్నిటిలోనుండి జనులు వచ్చిరి.

## ప్రజలకు దేవుని మార్గాలు ఏమిటో తెలుసు :

గమనిక : ఇది జరుగుటకన్న ముందుగానే యెహొషాపాతు ప్రజలకు దేవుని మార్గాలను తెలియచేసి వారిని మరల దేవుని వద్దకు నడిపించారు.

***2 దినవృత్త 19:4.***

యెహొషాపాతు యెరూషలేములో నివాసము చేయుచు బేయేర్షెబానుండి ఎఫ్రాయిము మన్యమువరకు జనులమధ్యను సంచరించుచు, వారి పితరుల దేవుడైన యెహొవావైపునకు వారిని మళ్లించెను.

శత్రువు మన మీదకు వచ్చినప్పుడు మనం కూడ యూదాలో ఉన్న ప్రజల వలె దేవుని వాక్యం బోధించబడి మన పితరుల దేవుడైన యెహోవా యొద్దకు మరలిరావాలి.

## నీ స్థానంలో నీవు ఉండు :

వారు ప్రార్ధన చేయుట ప్రారంభించారు. వారి విడుదల కొరకు ఉపవాసముండి దేవునికి మొర పెట్టారు.

***2 దినవృత్త 20:13-21.***

13 యూదావారందరును తమ శిశువులతోను భార్యలతోను పిల్లలతోను యెహొవా సన్నిధిని నిలువబడిరి.

14 అప్పుడు మత్తన్యాకు పుట్టిన యెహీయేలు కుమారుడైన బెనాయాకు జననమైన జెకర్యా కుమారుడును ఆసాపు సంతతివాడును లేవీయుడునగు యహజీయేలు సమాజములో ఉండెను. యెహొవా ఆత్మ అతనిమీదికి రాగా అతడీలాగు ప్రకటిం చెను

15 యూదావారలారా, యెరూషలేము కాపు రస్థులారా, యెహొషాపాతు రాజా, మీరందరును ఆలకించుడిబీ యెహొవా సెలవిచ్చునదేమనగా ఈ గొప్ప సైన్యమునకు మీరు భయపడకుడి, జడియకుడి, యీ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించును.

16 రేపు వారిమీదికి పోవుడి వారు జీజు అను ఎక్కుడుమార్గమున వచ్చెదరు, మీరు యెరూవేలు అరణ్యము ముందరనున్న వాగుకొనదగ్గర వారిని కనుగొందురు.

17 ఈ యుద్ధములో మీరు పోట్లాడవలసిన నిమిత్తము లేదు యూదావారలారా, యెరూషలేమువారలారా, మీరు యుద్ధపంక్తులు తీర్చినిలువబడుడి మీతో కూడనున్న యెహొవా దయచేయు రక్షణను మీరు చూచెదరు భయపడకుడి జడియకుడి, రేపు వారిమీదికి పోవుడి, యెహొవా మీతో కూడ ఉండును.

18 అప్పుడు యెహొషాపాతు సాష్టాంగ నమ స్కారము చేసెను యూదావారును యెరూషలేము కాపు రస్థులును యెహొవా సన్నిధిని సాగిలపడి నమస్కరించిరి.

19 కహాతీయుల సంతతివారును కోరహీయుల సంతతి వారునగు లేవీయులు నిలువబడి గొప్ప శబ్దముతో ఇశ్రా యేలీయుల దేవుడైన యెహొవాను స్తుతించిరి.

20 అంతట వారు ఉదయముననే లేచి తెకోవ అరణ్యమునకు పోయిరి వారు పోవుచుండగా యెహొషాపాతు నిలువబడియూదావారలారా, యెరూషలేము కాపురస్థులారా, నా మాట వినుడి మీ దేవుడైన యెహొ వాను నమ్ముకొనుడి, అప్పుడు మీరు స్థిరపరచబడుదురుబీ ఆయన ప్రవక్తలను

నమ్మికొనుడి, అప్పుడు మీరు కృతార్థులగుదురనిచెప్పెను.

21 మరియు అతడు జనులను హెచ్చరిక చేసిన తరువాత యెహోవాను స్తుతించుటకు గాయకులను ఏర్పరచి, వారు పరిశుద్ధాలంకారములు ధరించి సైన్యము ముందర నడచుచుయెహోవా కృప నిరంతరముండును, ఆయనను స్తుతించుడి అని స్తోత్రము చేయుటకు వారిని నియమించెను.

## దేవుడు ప్రవక్తయైన యెహాజీయేలు ద్వారా మాట్లాడెను.

***2 దినవృత్త 20:15-17.***

15 యూదావారలారా, యెరూషలేము కాపు రస్థులారా, యెహోషాపాతు రాజా, మీరందరును ఆలకించుడి యెహోవా సెలవిచ్చునదేమనగా ఈ గొప్ప సైన్యమునకు మీరు భయపడకుడి, జడియకుడి, యీ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించును.

16 రేపు వారిమీదికి పోవుడి వారు జీజు అను ఎక్కుడుమార్గమున వచ్చెదరు, మీరు యెరూవేలు అరణ్యము ముందరనున్న వాగుకొనదగ్గర వారిని కనుగొందురు.

17 ఈ యుద్ధములో మీరు పోట్లాడవలసిన నిమిత్తము లేదు యూదావారలారా, యెరూషలేమువారలారా, మీరు యుద్ధపంక్తులు తీర్చినిలువబడుడి మీతో కూడనున్న యెహోవా దయచేయు రక్షణను మీరు చూచెదరు భయపడకుడి జడియకుడి, రేపు వారిమీదికి పోవుడి, యెహోవా మీతో కూడ ఉండును.

## తమ దేవుడైన యెహోవా యెదుట సాగిలపడి ఆరాధించిరి :

***2 దినవృత్త 20:18-19***

మనం ప్రభువును, ఆయన ప్రవక్తలను నమ్మాలి

***2 దినవృత్తా 20:20,21.***

## శత్రువులు ఒకరినొకరు నాశనము చేసుకొని చనిపోయారు :

వారి శత్రువులందరు దేవదూతలచే ఆకస్మిక దాడివలన చంపబడినారు.

***2 దివృ 20:21,22.***

## మనకు ఒక ఉదాహరణ :

లూసిఫర్ కప్పె అభిషేకించబడిన కెరూబుగా సంబోధించబడినది. లూసిఫర్ తన్నుతాను అలంకరించుకొని పిల్లన గ్రోవులను ఊదుచూఉంది.

***(యెహెజ్కేలు 28:13)***

ఇక్కడ గాలి ఊదుట ద్వారా మరియు తట్టుట ద్వారా శబ్దము నిచ్చే వాయిద్యాలు ఉన్నాయి. ఇక్కడ స్వరమండలము

***(యెషయా 14:18)***

అని కూడ చెప్పబడినది.

లూసిఫర్ సంగీతము ద్వారా దేవుని ఆరాధించుటకు సృష్టించబడినాడు. మనం చూచినట్లు అయితే అతనితోకూడ పడద్రోయబడిన అతని దూతలు ముందుగా పరలోకంలో ఆరాధికులుగా ఉన్నారు. వాళ్ళు నిలబడలేని పరిస్థితి ఏమైన ఉంది అంటే అది స్తుతి ఆరాధన శబ్దమే. వాళ్ళు ఆ శబ్దానికి తమకత్తులను ఈటెలను పారవేసి బయముతో కేకలు వేసి తమ రెండు చెవులను మూసుకుంటారు. ఇది వీరందరికి సామూహికముగా అయోమయ పరిస్థితికి దారితీస్తుంది. ఈ అయోమయ పరిస్థితిలో ఒకరి మొఖాలు ఒకరు చూసుకుంటారు. శత్రువుల దేవుని మీద ఉన్న ద్వేషంతో ఏకమైనప్పుడు మనం కూడ దేవుని పిల్లలవలె ఆధక్యత కలిగి ఉండాలి. వారి యొక్క అయోమయ పరిస్థితులలో ఒకరినొకరు చంపుకుంటారు.

### గమనిక :

ఈ అంశము కోసం విషయాలన్ని గిల్స్ మన్యు ఆయన స్తుతి ఆరాధన దేవునికి ఆరాధికులుగా మారుట అనే పుస్తకములో విపులముగా వ్రాయబడినవి.

### ఆరాధన పరలోక ద్వారాలను తెరుస్తుంది :

బేతేలు దగ్గర : అబ్రహాము దేవుని స్నేహితునిగా తాను వెళ్ళిన ప్రతి చోట ఒక బలిపీఠము కట్టి దేవుని ఆరాధించాడు. బలిపీఠం కట్టి ఆరాధించిన అనేక సార్లు దేవదూతలుగాని లేదా దేవుడే స్వయంగా వచ్చి అబ్రాహానుతో మాట్లాడెను. అలాంటి ఒక స్థలమే బేతేలు అనేక సంవత్సరాలు తరువాత అబ్రాహాము మానవుడు అయిన యాకోబు బేతేలుకు వెళ్ళెను.

***(ఆది 28:10,11)***

### ఒక ప్రత్యేకమైన స్థలం :

ఒక ప్రత్యేకమైన స్థలం అనే పదాన్ని గమనించండి యాకోబు యాద్రుచ్ఛితముగా ఆస్థలంనందు ఆగిపోలేదు. అది కచ్చితముగా యాకోబుకు తెలియని స్థలం. అబ్రహాము బలిపీఠం కట్టి దేవుని ఆరాధించిన అదే స్థలంలో యాకోబు ఆగాడు. బహుశా యాకోబు వాడిన ఆరాళ్ళు తన తాతగారైన అబ్రహాముబలిపీఠమునకు వాడిన రాళ్ళు అయిఉండవచ్చు.

### దేవదూతలు పనిచేయుచున్నకల :

***(ఆది 28:12)***

యాకోబు ఆ స్థలంలో దేవదూతలు చాల ఎక్కువగా పనిచేయుచున్నారని ఒక ఆత్మీయ కల కన్నాడు. పరలోక ద్వారాలు ఆస్థలంలో తెరవబడ్డాయి. దేవదూతలు ఆస్థలంలో పైకి ఎక్కుచు, దిగుచు మన ఆశీర్వాదాలను తీసుకొని వస్తున్నాయి. ఈ తెరవబడిన పరలోక స్థలంలో ప్రభువు నిలువబడి మాట్లాడు చున్నారు.

***(ఆది 28:13-15)***

నిజమైన ఆరాధన జరిగిన ఈ స్థలం బహు వ్యత్యాసమైనది మరియు ప్రత్యేకమైనది. ఎంత అద్భుతమైన స్థలమై ఉంటాది.

### పరలోకమునకు ద్వారము :

*(ఆది 28:16,17)*

పరలోక ద్వారాలు తెరవబడకముందే, అనేక సంవత్సరాల క్రితమే అబ్రాహాము ఈ స్థలమందు ఆరాధన చేసారు. ఈ అద్భుతమైన తెరవబడిన పరలోక గవినియందు మహిమగల రాజు నిలువబడి మాట్లాడారు. అబ్రాహాము బలిపీఠం కట్టి దేవుని ఆరాధన చేసిన చోట మహిమ అనేది వెళ్ళడి అయినది.

### ద్వారాలను తెరవండి :

దావీదు ద్వారా దేవుడు మనకు అద్భుతమైన దానిని వాగ్దానం చేసారు. మనం దేవుని ఆరాధించుటయందు సమయము గడిపితే మహిమగల రాజు మనదగ్గరకు వస్తారు

*(కీర్తన 24:7-10).*

దేవుని అద్భుతమైన మహిమ వెళ్ళడి అవుటకు లోతైన సంబంధము గలిగి దీర్ఘ కాల ఆరాధన ఒక ముఖ్యమైన తాళపు చెవిగాఉంది.

### కలలు మరియు దర్శనాలు :

అనేక సంధర్భాలలో మనం ప్రజలు దేవుని ఆరాధన చేయుచుండగా పరలోక ద్వారాలు తెరవబడిన ఆ స్థలంలోనికి మనం ప్రవేశించినప్పుడు దేవుని మహిమగల సన్నిధిని మనం అనుభవిస్తాం. ప్రతి స్థలములో మనం యాకోబువలె ఆత్మీయ కలలుగాని, యెహెజ్కేలు వలె దేవుని దర్శనాలను పొందుకుంటాం.

### దేవుని స్వరము వినుట :

ఈ తెరవబడిన పరలోక ద్వారాలు ఉన్న స్థలంలో ఆసమయాలోల మన ఆత్మీయ చెవులు తెరవబడి మనం ''ఇక్కడకు ఎక్కి రమ్ము'' అనే స్వరాన్ని వింటాము

*(ప్రకటన 4:1-2).*

### ఆత్మీయ నేత్రాలు మరియు చెవులు తెరవబడతాయి :

మనం ఆత్మలో ఉన్న మహిమ మండలములోనికి ఎక్కి వెళ్ళినప్పుడు మన మనేనేత్రాలు కూడ తెరవబడతాయి. మనం ఆ సమయములో దేవుని స్వరం వినుట మాత్రమే కాదుగాని దేవుని మనకొరకు ముందుగా సిద్ధపరచిన వాటిని మనం మన మనోనేత్రాలతో చూస్తాం. ఈ ఆత్మ మండలములో మనం సింహాసనాసీనుడు అయిన దేవుని చూస్తాం. మనం ఈ మహిమ మండలములోనికి ప్రవేశించినప్పుడు దేవుని సింహాసనము యొదుట లోతైన సంబంధము (స్థితి) గలిగి ఉంటాము. ఈ మహిమ మండలములో మనం దేవదూతల సన్నిధిని చూస్తు అనుభవిస్తాం

*(ప్రకటన 19:10)*

### యెహోవా లేచును గాక ఆయన శత్రువులు కూలుదురుగాక :

*కీర్తన 68:1; 149:6;*

*యెషయ 30:31,32*

### పౌలు మరియు సీల కొట్టబడి బంధించబడ్డారు :

*అపొ 16:19-24*

### పాటలు పాడుచు స్తుతించుట ప్రారంభించారు :

విడుదల అనేది అర్ధరాత్రి బహు చీకటి స్థలంలో కలిగినది.

*(అపొ. 16:25,26).*

ఇక్కడ విస్తరణ అనేది చూడండి. ద్వారాలు అన్ని తెరవబడ్డాయి. అందరి సంకెళ్ళు విడిపోయాయి. మనం స్తుతించుట ప్రారంభిస్తే ఇతరులు కూడా ప్రభావము చెందుతారు.

### అనేకులు విశ్వసించిరి :

*అపొ. 16:19-24*

### స్తుతి యాగం :

హెబ్రి గ్రంథ కర్త దీనిని స్తుతి యాగం అని సంబోధించారు. వాళ్ళ బాధాకరమైన దయనీయ పరిస్థితిలో వాళ్ళు స్తుతి యాగం చేసినప్పుడు వాళ్ళకు విడుదల గలిగినది.

*(ఫిలిప్పీ 3:3)*

### తెరవబడిన పరలోకం :

యోహాను తెరవబడిన పరలోక ద్వారం గురించి వ్రాసాడు

*(ప్రకటన 4:1,2).*

యోహాను పరలోకం తెరవబడుటయు సింహాసనాసీనుడైన యేసును చూడగానే దేవదూత ఆయనను (యోహానును) ఆరాధించమని చెప్పింది

*(ప్రకటన 19:10,11)*

### ప్రవక్తయైన యెహెజ్కేలు :

యెహెజ్కేలు తెరవబడిన పరలోకం చూసాడని వ్రాసాడు.

*(యెహెజ్కేలు 1:1)*

### ప్రవక్తయైన యెషయా :

*యెషయా 62:1-3,10*

సాతాను యొక్క ప్రణాళిక : పరలోకంలో పాపం ప్రవేశించుటకుముందు, లూసిఫర్ దేవుని స్తుతించి ఆరాధించెవాడు. అతని తిరుగుబాటుతో పాలుపొంపులు పొందిన దేవదూతలు కూడ దేవుని ఆరాధికులే. వారు పడద్రోయబడకముందు దేవుని సింహాసము యొదుట నిలచినవారే.

ఆతరువాత దేవుడు ఆదాము, హవ్వలను సృష్టించారు. కాని సాతాను, వారిని వారి సంతానాన్ని మోసపరచింది. యేసు క్రీస్తు ప్రతి మానవునికి బదులుగా బలియాగమైనారు. ఆయన చిందించిన

పరిశుద్ధ రక్తం ద్వారా మనం యిప్పుడు ఆయన సింహాసనము ఉన్న చోటుకు ఆహ్వానించబడుచున్నాం గాని అది పరిశుద్ధాత్మ దేవుని శక్తితోనే జరిగే కార్యం.

క్రీస్తు శరీరమైన సంఘన్ని నాశనము చేయుటయే సాతాను పని అయిఉంది. మనం పరిశుద్ధాత్మ శక్తి తెలియకుండ స్తుతి ఆరాధన ద్వారా దేవుని సన్నిధిలోనికి ప్రవేశించేటప్పుడు మనకు అనుగ్రహించబడే శక్తిని తెలియ కుండ సాతాను మనలను దూరంగా ఉంచి సఘానికి బదులుగా శక్తి లేని మోసపూరితమైన సంఘం వంటి వ్యవస్థను రూపొందించు చున్నాడు.

### మహిమ ద్వారా విడుదల :

బహులోతైన స్తుతి ఆరాధన ద్వారా పరలోక ద్వారం తెరువబడుట మనం అనుభవిస్తాం. చీకటి తెర నాశనమైనది. ఇక్కడ ఎక్కిరమ్ము అని దేవుని స్వరం వింటాం. మనం ఆత్మతో దేవుని సింహాసనము ఉన్న స్థలంనకు కొనిపోబడతాము.

ఆరాధన ద్వారా జరిగే విడుదల ద్వారా పరలోకద్వారాలు తెరవబడతాయి. చీకటి తెరలు నాశనము అవుతాయి. బేతేలులో యాకోబువలె మనం తెరవబడిన ద్వారం, దేవదూతలు అధికముగా పనిచేయడం అన్నింటికన్న పైగా దేవుడు నిలువబడి మాట్లాడుట యిటువంటి అద్భుతమైన దేవుని మహిమను మనం అనుభవిస్తాము.

### మనం దావీదుతో కూడ కలిసి ప్రకటించవచ్చు :

***కీర్తన 24:3-10***

## మీ పుఃనరాలోచనకై కొన్ని ప్రశ్నలు :

1. చీకటి తెర అంటే ఏమిటి?
2. దానిని ఏవిధముగా తొలగించవచ్చు?
3. చీకటి తెర తొలగిపోవుటకు 3 వాక్యానుసారమైన ఉదాహరణలను తెలియ చేయండి?

# 5వ పాఠము

## దేవుని మహిమ బయలుపరచబడుట :

మనం ప్రకృతి మండలములో నుంచి ఆత్మ మండలము లోనికి వెళ్ళినప్పుడు దేవుని మహిమ వెళ్ళడి అవుతుంది.

## రెండు మండలాలు :

1. ప్రకృతి మండలము
2. ఆత్మ మండలము

## ప్రకృతి మండలము :

1. మనం ఆలోచించవలసిన రెండు మండలాలు ఉన్నాయి. మన చుట్టు ఉన్న ఈ మండలముతో పంచయింద్రియాల ద్వారా

   (ఎ) వాసన
   (బి) చూపు
   (సి) రుచి
   (డి) వినికిడి
   (ఇ) స్పర్శ

   వీటి ద్వారా పని చేస్తాం. ఈ మండలము తాత్కాలికమే. అంటే కొద్ది కాలం మాత్రమే ఉంటాది. నిత్యం ఉండదు.
2. ఇది భౌతిక పరమైనది. ఈ ప్రకృతి మండలముతో మనం దేవుని స్తుతించవచ్చు, ఆయన వాక్యన్ని ధ్యానించి ఆయనను తెలుసుకొనవచ్చును.

## ఆత్మ మండలము :

మన చుట్టు ఒక ఆత్మీమండలము కూడ ఉంది. మనం ఈ మండలములో మన ప్రకృతి సంబంధమైన పంచేంద్రియాలతో పనిచేయలేము. మనం మన ఆత్మీయ యింద్రియాలను ఉపయోగించుట నేర్చుకోవాలి.

ఈ మండలము శాశ్వతమైనది. ఈ మండలములో కాలం లేదా దూరం అనేవి ఉండవు. ఈ మండలములో మనం దేవుని ఆరాధించవచ్చు. యిక్కడ దేవుని వాక్యం సజీవముగాను,

శక్తివంతముగాను ఉంటాది. మనం దేవుని తెలుసుకొనవచ్చును. అపొస్తు పౌలు ఏమని వ్రాసారంటే

***2 కొరింథీ 4:18.***

ఏలయనగా ద ృశ్యమైనవి అనిత్యములుబీ అద ృశ్యమైనవి నిత్యములు.

## రెండు రాజ్యలు :

ఆత్మ మండలములో 2 రాజ్యలు ఉన్నా యి.

1. దేవుని రాజ్యం 2. సాతాను రాజ్యం

అపొస్తు పౌలు ఈ రెండు రాజ్యాల కోసం చెప్పారు.

***(కొలస్స 1:12-14).12***

తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారమగుటకు మనలను పాత్రులనుగాచేసిన తండ్రికి మీరు క ృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలెననియు దేవుని బతిమాలు చున్నాము.

13 ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగా చేసెను.

14 ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది.

మనం సాతాను రాజ్యంలో జన్మించాము గాని, నూతన జన్మ (రక్షణ పొందుట) ద్వారా దేవుని రాజ్యంలోని రాగలము.

## మూడు ఆకాశాలు :

లేఖన భాగాలలో 3 ఆకాశ భాగాలు ప్రస్థావణ చేయబడ్డాయి.

1. మొదటిది భూమిపై ఉన్న వాతావరణము, సూర్య, చంద్ర, నక్షత్రాలు.
2. రెండవది ఆత్మ మండలము, దీనిలో పడిపోయిన దూతలు మరియు పరిశుద్ధ దూతలు కూడ ఉంటారు.
3. మూడవ ఆకాశం

***2 కొరింథి 12:2***

లో వ్రాయబడినది మనం చూస్తాం. ఇది దేవుని నివాస స్థలం. 4వ వచనములో పౌలుగారు దేవునిని పరదేశు అని చెప్పారు. ఇది దేవుని సింహాసనము ఉండే స్థలం.

***2 కొరింథి 12:2-4.***

(1) క్రీస్తునందున్న యొక మనుష్యుని నేనెరుగుదును. (2)అతడు పదునాలుగు సంవత్సరముల క్రిందట మూడవ ఆకాశమునకు కొనిపోబడెను అతడు శరీరముతో కొనిపోబడెనో నేనెరుగను, శరీరములేక కొనిపోబడెనో నేనెరుగను, అది దేవునికే తెలియును. అట్టి మనుష్యుని నేనెరుగుదును. అతడు పరదైసులోనికి కొనిపోబడి, వచింప శక్యము కాని మాటలు వినెను ఆ మాటలు మనుష్యుడు

పలుకకూడదు. అతడు శరీరముతో కొనిపోబడెనో శరీరములేక కొని పోబడెనో నేనెరుగను, అది దేవునికే తెలియును.

మనం ఎప్పుడైతే దేవుని సన్నిధిలోనికి లేక మహిమలోనికి వస్తామో, అప్పుడు ఆత్మ మండలములో ఉన్నట్లు భౌతికముగా మనం, ప్రకృతి మండలములో జీవించుచున్నాము, ఆత్మ మండలముతో అనుసంధానము చేయబడ్డాము.

కొన్ని సంధర్భాలలో మనం ఆత్మ మండలములోనికి ప్రవేశించి, వాస్తవముగా పరలోకంలో దేవుని సింహాసనము దగ్గర మనం గడుపుతాము.

పరిశుద్ధ బైబిల్ గ్రంథములో 750 వ వచనాలు, పరలోకం గూర్చి ఉన్నాయి. కాని ఏవచనము ఈ 3వ ఆకాశమును దాటి వెళ్ళదు.

## ఆత్మ మండలము లోకిని ప్రవేశించుట :

### పరిశుద్ధాత్మను పొందుడి :

మనం ఆత్మ మండలములోని మహిమను అనుభవించాలంటే ముందుగా పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకోవాలి.

***లూకా 3:16,***

యోహాను నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను అయితే నాకంటె శక్తి మంతుడొకడు వచ్చుచున్నాడు ఆయన చెప్పుల వారును విప్పుటకు నేను పాత్రుడను కాను ఆయన పరిశుద్ధాత్మ లోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును

***అపో 19:2,6. 2***

వారుపరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి.

3 అప్పుడతడుఆలాగైతే మీరు దేనినిబట్టి బాప్తిస్మము పొందితిరని అడుగగా వారుయోహాను బాప్తిస్మమునుబట్టియే అని చెప్పిరి.

4 అందుకు పౌలుయోహాను తన వెనుక వచ్చువానియందు, అనగా యేసు నందు విశ్వాసముంచవలెనని ప్రజలతో చెప్పుచు, మారు మనస్సు విషయమైన బాప్తిస్మమిచ్చెనని చెప్పెను.

5 వారు ఆ మాటలు విని ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి.

6 తరువాత పౌలు వారిమీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారిమీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించుటకును మొదలుపెట్టిరి.

### ఆత్మలో జీవించుట :

మనము అనుదిన జీవితములో మనం ఆత్మ మండలములోని జీవిస్తు అందులోనే నడవాలనేది మన కొరకు దేవుని ప్రణాలిక ఉద్దేశ్యము అయిఉంది.

***గలతీ 5:25, 26, 16. 25***

మనము ఆత్మ ననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా

నడుచుకొందము.

26 ఒకరి నొకరము వివాదమునకు రేపకయు, ఒకరి యందొకరము అసూయపడకయు వృథాగా అతిశయపడకయు ఉందము. 16 నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచు కొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు.

## ప్రత్యక్షత ఆత్మను పొందుకోవడము :

దేవుని యొక్క నిజమైన మహిమను అనుభవించుటకు, మనం ఆత్మ మండలములోనికి ప్రవేశించాలి. పరిశుద్ధాత్మ దేవుడు మనపైకి, బుద్ధి మరియు ప్రత్యక్షపరచు (బయలుపరచు) ఆత్మగా పనిచేయుట ప్రారంభిస్తుంది. ఆత్మమండలములో మనం దేవుని మహిమను మాత్రమే తెలుసుకోముగాని, ఆయనను మహిమపరచాలని తెలుసుకుంటాము.

***ఎఫెసీ 1:16-18.***

16 మీ విషయమై మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నాను.

17 మరియు మీ మనో నేత్రములు వెలిగింప బడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యముయొక్క మహిమైశ్వర్యమెట్టిదో,

18 ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మన యందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరి మితమైన మహాత్మ్యమెట్టిదో, మీరు తెలిసికొనవలెనని,

యేసుక్రీస్తులో ఆయన స్వాస్థ్యముగా ఆయనను మహిమపరచుటకు ధైర్యముగా ఆయన మహిమ మండలములోనికి మనం ప్రవేశించగలము.

***హెబ్రీ 10:19.***

సహోదరులారా, యేసు మనకొరకు ప్రతిష్ఠించిన మార్గమున, అనగా నూతనమైనదియు, జీవముగలదియు, ఆయన శరీరము అను తెరద్వారా యేర్పరచబడినదియునైన మార్గమున,

### 1. ఆత్మలో ప్రార్థన :

మనం ఆత్మమండలములో నున్న మహిమలో జీవిస్తు అందులో నడస్తు ఉంటే అప్పుడు మనం ఆత్మలోనే ప్రార్థన చేస్తాం .

***1 కొరింథీ 14:14-15,***

14. నేను భాషతో ప్రార్థన చేసినయెడల నా ఆత్మ ప్రార్థనచేయును గాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు.

15 కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును. రోమా 8:26 అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆత్మలో మనం చేసే ప్రార్థనలు దేవునికి యింపైన సువాసనగా ఉండి, ఆయన సింహాసనము ముందు ఉన్న బంగారపు పాత్రలో (దూప ద్రవ్యం తోను బంగారు పాత్రలు) ఉంచబడుతుంది.

***ప్రకటన 5:8;***

ఆయన దానిని తీసి కొనినప్పుడు ఆ నాలుగుజీవులును, వీణలను, ధూప ద్రవ్య ములతో నిండిన సువర్ణపాత్రలను పట్టుకొనియున్న ఆ యిరువదినలుగురు పెద్దలును, ఆ గొఱ్ఱపిల్ల యెదుట సాగిల పడిరి. ఈ పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు.

***ప్రకటన 8:3,4.***

3 మరియు సువర్ణధూపార్తి చేత పట్టుకొనియున్న వేరొక దూతవచ్చి బలిపీఠము ఎదుట నిలువగా సింహా సనము ఎదుట ఉన్న సువర్ణబలిపీఠముపైన పరిశుద్ధులందరి ప్రార్థనలతో కలుపుటకై అతనికి బహు ధూపద్రవ్యములు ఇయ్యబడెను.

4 అప్పుడా ధూపద్రవ్యముల పొగ పరిశుద్ధుల ప్రార్థనలతో కలిసి దూత చేతిలోనుండి పైకి లేచి దేవుని సన్నిధిని చేరెను.

## 2. ఆత్మలో పాటలు పాడుట ః

ఆత్మ మండలములోనున్న మహిమలోనికి మనం ప్రవేశించునప్పుడు ఆత్మలో పాటలు పాడుట మనం ప్రారంభిస్తాము.

***1 కొరింథి 14:15,***

కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును. ప్రకటన 14:3,వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల యెదుటను, పెద్దలయెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు భూలోకములోనుండి కొనబడిన ఆ నూట నలువది నాలుగువేలమంది తప్ప మరి ఎవరును ఆ కీర్తన నేర్చుకొనజాలరు.

***ప్రకటన 5:8,9 8***

ఆయన దానిని తీసి కొనినప్పుడు ఆ నాలుగుజీవులును, వీణలను, ధూప ద్రవ్య ములతో నిండిన సువర్ణపాత్రలను పట్టుకొనియున్న ఆ యిరువదినలుగురు పెద్దలును, ఆ గొఱ్ఱపిల్ల యెదుట సాగిల పడిరి. ఈ పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు.

9 ఆ పెద్దలునీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవునికొరకు మనుష్యులను కొని,

## 3. ఆత్మలో ఆరాధించుట ః

ఆత్మ మండలములోనున్న మహిమలో మనం దేవుని ఆత్మతో, సత్యంతో ఆరాధన చేయుటకు పరిశుద్ధాత్ముడు మన ఆత్మను, దేవుని సన్నిధిలోనికి కొనిపోతారు.

***యోహాను 4:23, 24. 23***

అయితే యథార్థముగా ఆరా ధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది అది ఇప్పుడును వచ్చేయున్నది తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు.

24 దేవుడు ఆత్మగనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను.

### 4. ఆత్మలో కొనిపోబడుట :

పరిశుద్ధాత్మ పిలుపును మనం ఏవిధముగా ఆత్మతో కొనిపోయిందో పరిశుద్ధాత్ముడు కూడ మనలను ఎత్తుకొని ఆత్మ మండలములో ఉన్న మహజమకు కొనిపోతారు.

***అపొ 8:39.***

వారు నీళ్లలోనుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను, నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్లెనుబీ అతడు ఫిలిప్పును మరి యెన్నడును చూడలేదు. దేవుడు ప్రవక్త అయిన యెహెజ్కేలును తన యింటికి కొనిపోయారు.

## దేవుని మహిమ బయలుపరచబడుట :

### ముందుగా ఒక హెచ్చరిక :

ఒకనది ఒడ్డున పిల్లలు ఆడుకుంటున్నట్లు ఊహించుకోండి, వాళ్ళు ఇసుకలో కోటలు కట్టి దానిని చూసి సంతోషించుచున్నారు. వారిని మనం చూస్తున్నప్పుడు అది కేవలము తాత్కాలికమే అని త్వరగా అది కూలిపోతుందని మనకు తెలుసు మనం కూడ చిన్న పిల్లలవలె ఉన్నాం. మనం ఆ విశాలమైన సముద్రాన్ని విడిచి పెట్టి ఒడ్డున ఆడుకుంటాము. దేవుని మహజమ కూడ చాలా పెద్దది (విశాలమైనది), గొప్పది. అందులో చిన్న చిన్న బాగాలను అర్థం చేసుకొనుట చాల కష్టం.

మనం ప్రార్థన చేసినప్పుడు, ఒక చిన్న పిల్లవాడు బాగుపడితే, అందులో దేవుని మహిమను మనం చేస్తాం. దేవుడు మనకు యిచ్చిన అధికారంలో మనం నిలబడితే నాశనము చేయుటకు వచ్చిన తుఫానును మనము నాశనము చేసినప్పుడు అందులో మనం దేవుని మహిమను చూస్తాం. అడవిలో ఒక పెద్ద జలపాతం దగ్గర నిలబడినప్పుడు అందులో దేవుని మహిమను చూస్తాం.

### దేవుని మహిమ ప్రతిచోట ఉంది :

దేవుని మహిమ ప్రతిచోట మరియు మన చుట్టు ఉంది ప్రవక్తయైన యెషయా దేవుని గొప్ప మహజమను చూసి ఈవిధముగా చెప్పారు.

***యెషయా 6:2,3. 2***

ఆయనకు పైగా సెరా పులు నిలిచియుండిరిబీ ఒక్కొక్కరికి ఆరేసి రెక్క లుండెను. ప్రతివాడు రెండు రెక్కలతో తన ముఖ మును రెంటితో తన కాళ్లను కప్పుకొనుచు రెంటితో ఎగురు చుండెను.

3 వారుసైన్యముల కధిపతియగు యెహొవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడుబీ సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి.

## సూచక క్రియల యొక్క ఉద్దేశ్యము :

బైబిల్‌లో చెప్పబడిన సూచనలు అన్నింటి ద్వారా దేవుని యొుక్క మహిమ

బయలుపరచబడుటయే. యేసుక్రీస్తు తాను చేసిన అద్భుత సూచక మహత్కార్యముల వలన దేవుని చేత ఆమోదము పొందారు. ఆమోదము అంటే సంపూర్ణమైన అధికారపూర్వకముగా ఆమోదము పొందుట.

***అపో 2:22.***

ఇశ్రాయేలువారలారా, యీ మాటలువినుడి. దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్య ములను సూచకక్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తనవలన మెప్పుపొందినవానిగా మీకు కనబరచెను ఇది మీరే యెరుగుదురు.

అనేక మంది ఈ అద్భుతాలను, సూచక క్రియలను చూసి, ఆశ్చర్యము చెంది యేసు క్రీస్తును విశ్వసించారు.

***అపొస్తు 8:13.***

అప్పుడు సీమోనుకూడ నమ్మిబాప్తిస్మముపొంది ఫిలిప్పును ఎడబాయకుండి, సూచక క్రియలున్న గొప్ప అద్భుతములును జరుగుట చూచి విభ్రాంతి నొందెను.

దేవుడు తన యొక్క అద్భుత, సూచిక, మహత్కార్యములకు మనం సాక్ష్యం చెప్పాలని చెప్పారు.

***అపో 2:19,***

పైన ఆకాశమందు మహత్కార్యములను క్రింద భూమిమీద సూచకక్రియలను రక్తమును అగ్నిని పొగ ఆవిరిని కలుగజేసెదను.

***హెబ్రీ 2:4.***

దేవుడు తన చిత్తానుసారముగా సూచకక్రియలచేతను, మహత్కార్య ములచేతను,నానావిధములైన అద్భుతములచేతను, వివిధము లైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుటచేతను, వారితో కూడ సాక్ష్యమిచ్చుచుండగా వినినవారిచేత మనకు దృఢ పరచబడెను.

## యేసుక్రీస్తు చేసిన మొట్ట మొదటి సూచక క్రియ ః

నీళ్ళను ద్రాక్షరసంగా మార్చుటయే ప్రభువు చేసిన మొట్ట మొదటి సూచక క్రియ దీనిని బైబిల్ సూచిక క్రియల ప్రారంభము అని పిలుస్తుంది. ఒక సూచక క్రియ ఒక ప్రత్యకమైన ఉద్ధేశాన్ని లేదా, విషయాన్ని తెలియ చేస్తుంది.

***యోహాను 2:7-11.***

7 యేసు బానలు నీళ్లతో నింపుడని వారితో చెప్పగా వారు వాటిని అంచులమట్టుకు నింపిరి.

8 అప్పుడాయన వారితోమీరిప్పుడు ముంచి, విందు ప్రధానియొద్దకు తీసికొనిపొండని చెప్పగా, వారు తీసికొనిపోయిరి.

9 ఆ ద్రాక్షారసము ఎక్కడనుండి వచ్చెనో ఆ నీళ్లు ముంచి తీసికొనిపోయిన పరిచారకులకే తెలిసినదిగాని విందు ప్రధానికి తెలియక పోయెను గనుక ద్రాక్షారసమైన ఆ నీళ్లు రుచిచూచినప్పుడు ఆ విందు ప్రధాని పెండ్లి కుమారుని పిలిచి

10 ప్రతివాడును మొదట మంచి ద్రాక్షారసమును పోసి, జనులు మత్తుగా ఉన్నప్పుడు జబ్బురసము పోయుదురు నీవైతే ఇదివరకును మంచి ద్రాక్షారసము ఉంచుకొని యున్నావని అతనితో

చెప్పెను.

11 గలిలయలోని కానాలో, యేసు ఈ మొదటి సూచకక్రియను చేసి తన మహిమను బయలుపరచెను అందువలన ఆయన శిష్యులు ఆయనయందు విశ్వాసముంచిరి. నీటిని ద్రాక్షరసంగా మార్చడము అనే ఈ అద్భుతము సామాన్యమైన దానిని అసమాన్యముగా మార్చింది. యోహాను సువార్త 2 వ అధ్యాయములో చెప్పబడిన ఈ ప్రకృతి సంబంధమైనది, అసాధారణముగా రూపాంతరపరచబడుట అనేది యోహాను సువార్త 3వ అధ్యాయములో, జీవితములో జరిగే రూపాంతము చెందె అద్భుతమును చూపించు చున్నది. నీవు మరల తిరిగి జన్మించాలని యేసయ్య ఈ అధ్యాయములో చెప్పారు.

## 8 రకములుగా దేవుని యొక్క ప్రత్యేక్షతలు బయలుపరచబడుచున్నవి ః

1. మహిమగల మేఘముల ప్రత్యేక్షత ః
2. అగ్నివలె ప్రత్యక్షమగుట ః
3. ఉరుములు మరియు మెరుపులు ః
4. నూనెవలె ప్రత్యక్షమగుట ః
5. బంగారమువలె ప్రత్యక్షమగుట ః
6. ఆభరణములవలె ప్రత్యక్షమగుట ః
7. పక్షి ఈకలు వలె ప్రత్యక్షమగుట ః
8. సువాసనవలె ప్రత్యక్షమగుట ః

### 1. మహిమగల మేఘముల ప్రత్యేక్షత ః

మంచి ఆత్మీయ ఆరాధనలో దేవుని లోతైన అనుభవము కలిగిఉన్నప్పుడు, ఈ మహిమగల మేఘములు వంటి అనుభవాన్ని అనేకమంది కలిగి ఉన్నారు. కొన్నిసార్లు ఈ ప్రత్యక్షతలు డిజిటల్ కెమేరాతో తీయబడిన దృశ్యమువలె ఉండే మరికొన్ని సార్లు ప్రజలు అద్భుతమైన దేవుని ప్రశన్నతను అనుభవించారు.

***నిర్గమ 16:10,***

***నిర్గమ 24:15,***

***నిర్గమ 40:35;***

***మత్తయి 17:5.***

### 2. అగ్నివలె ప్రత్యక్షమగుట ః

కొన్ని సందర్భాలలో దేవుని మహిమ అగ్ని జ్వాలలవలె ప్రత్యక్షమైనది. మహిమ మేఘాలతోపాటు అనేకసార్లు, అగ్ని గంధకాలు లేదా అగ్ని జ్వాలలు డిజిటల్ కెమేరతో తీయబడిన దృశ్యములతో కనబడినవి

*లేవికాండము 9:23-24;*

*1 రాజులు 18:24,38,39.;*

*2 దినవృ 7:1,*

*యెషయా 4:45.*

### 3. ఉరుములు మరియు మెరుపులు ః

*నిర్గమ 19:16,*

*ప్రకటన 4:5*

### 4. నూనెవలె ప్రత్యక్షమగుట ః

అనేక మంది తమ చేతుల నుంచి కాళ్ళనుండి శరీరములో ఉన్న వివిధ భాగాలపైనున్న చర్మముపై నుంచి నూనె కారుట అను అనుభవమును పొందారు. నూనె అభిషేకమునకు ఉపయోగించబడుతుంది.

*నిర్గమ 30:25,30,31.*

### 5. బంగారము వలె ప్రత్యక్షమగుట ః

దేవుని సన్నిధి బహు బలముగా దిగివచ్చి ప్రజలందరు దేవుని ఆరాధించుచుండగా దేవుని మహిమ బంగారపు రంగులో చిన్న చిన్న పదార్థమువలె ప్రత్యక్షమవుతుంది.

*యోబు 28:5,6*

యూదుల సాంప్రదాయము ప్రకారము పెళ్ళి కుమారుడు, పెళ్ళి కుమార్తె దగ్గరకు రాకముందు బంగారముతో చేసిన బహుమతులను పంపుతారు. రిబ్కా, ఇస్సాకు వివాహము చేసుకొనుటకు ంగీకరంచిన తరువాత బంగారము బహుమతిగా యివ్వబడినవి.

*ఆది 24:15, 53*

ఇక్కడ పేరులేని అబ్రహాము పనివాడు, పరిశుద్ధాత్మకు సాదృశ్యముగా ఉన్నాడు, పెళ్ళికుమార్తె అయిన రిబ్కా యేసుక్రీస్తుకు సాదృశ్యముగా ఉన్నా వరుడైన ఇస్కాకును వివాహము చేసుకొనుటకు అంగీకరించిన తరువాత ఆయన రిబ్కాకు బంగారమును బహుమానంగా యిచ్చెను.

*యోబు 22:24,25*

*కీర్తన 68:13;*

*హగ్గయి 2:7-9;*

*ప్రకటన 21:18-21.*

### 6. ఆభరణముల వలె ప్రత్యక్షమగుట ః

అనేక సందర్భాలలో దేవుని సన్నిధి బహుబలముగా ఉన్నప్పుడు ఆయన మహిమ ప్రభావము, ఆ మనుష్యులలో నింపినప్పుడు మంచి మంచి రత్నాలు విలువైన రాళ్ళు, ఆరాధన ప్రాంగణములో

కురిసినవి.

వాస్తవానికి లూసిఫర్, అభిషేకించబడిన కెరూబుగా సింహాసనము ఉన్న స్థలంలో అగ్ని రాళ్ళ మధ్య నడుస్తు ఉన్నప్పుడు జరిగే సంఘటనను ఇక్కడ వివరించారు.

***యెహెజ్కేలు 28:11-14.***

ఇక్కడ మండుచు ప్రకాశించుచున్న రాళ్ళు మంచి విలువైన రత్నపు రాళ్ళను సూచించుచున్నవి. సంహాసనము చుట్టు ఉన్న ఈ రాళ్ళ, సింహాసన ఆసీనుడు అయిన దేవుడు దగ్గరనుంచి వస్తున్న వెలుగును ప్రతిబింబిస్తాయి.

***ప్రకటన 21:10,11,18-21.***

యెషయా ప్రవక్త వధువు తన్ను తాను అభరణాలతో అలంకరించుకున్నట్లుగా వివరించారు.

***యషయా 61:10***

## 7. పక్షి ఈకలు వలె ప్రత్యక్షమగుట ః

అత్యున్నతమైన దేవుని ప్రసన్నత ముందు దేవుని మహిమ మండలములో పక్షిఈకలు కూడ పడ్డాయి.

***కీర్తన 91:4;***

***నిర్గమ 19:4;***

***మలాకీ 2:4;***

***కీర్తన 17:8;***

***మత్తయి 23:37;***

***కీర్తన 36:***

ఈ రీతిగా పక్షి ఈకలు ప్రత్యక్షమగుట దేవదూతలను సూచించుచున్నది.

## 8. సువాసనవలె ప్రత్యక్షమగుట ః

అపొస్తలుడైన పౌలు మనం క్రీస్తు యేసుకు పరిమళ భరిత సువాసన యాగం అని చెప్పారు.

***2 కొరింథీ 2:14-16.***

దేవుని పరిమళ సువాసన అయిన ఊపిరి మన నాశిక రంధ్రములలో ప్రారంభమవుతుందని యోబు భక్తుడు చెప్పారు. ఈ సువాసన బయలుపరచబడినప్పుడు అది మనకు దేవుడు ఎంతసమీపముగా ఉన్నాడో ఆయనతో ఉన్న అత్యంత దగ్గరగా ఉన్న సంబంధాన్ని చూపించుచున్నది.

***యోబు 27:3; కీర్తన 45:7,8***

పరమగీతాలలో వరుడైన యేసుకు వధువైన సంఘానికి మధ్యనున్న అద్భుతమైన ప్రేమానురాగాల సంబంధాన్ని చూపించుచున్నది.

*పరమగీతాలు 3:6; 4:11,13,14.*

ఇకను బైబిలు గ్రంథములో దేవుని సన్నిధి బహుబలంగా ఉన్నప్పుడు ఆయన మహిమ అనేక సూచనల ద్వారా వెళ్ళడి అయి వధువైన మనమీద ఆయనకు ఉన్న ప్రేమ సంబంధాన్ని మరియు ఆయన తిరిగి వస్తాడని జ్ఞాపకము చేస్తుంది.

## మీ పుఃనరాలోచనకై కొన్ని ప్రశ్నలు

1. ఆత్మ మండలములోని ప్రవేశించుట ఎలా?
2. మీరు చూసిన లేదా చూడాలని అనుకుంటున్న 3 ఆత్మ ప్రత్యక్షతలను గురించి వ్రాయండి? వీటికి వాక్యాను సారమైన లేఖన భాగాలను చూపించండి?

# 6. మహిమ

## మహిమ గల సంఘమును గూర్చిన ప్రత్యక్షత ః

### మహిమను గూర్చిన జ్ఞానం ః

దేవుని మహజమను గూర్చిన ఈ పాఠ్య భాగం మన యొక్క పఠనాన్ని మనం ప్రవక్త అయిన హబక్కుకు ద్వారా ప్రారంభించాము. ఆయన ఈ భూమినంతటిని నింపి, దేవుని యొక్క మహిమను గూర్చి మాట్లాడారు ఈ పాఠములను మనం దేవుని మహిమను గూర్చిన జ్ఞానాన్ని అర్ధం చేసుకొని అఅనుభవంచటానకి చదువుచు ఉన్నాం.

***(హబక్కుకు 2:14).***

ఏలయనగా సముద్రము జలము లతో నిండియున్నట్టు భూమి యెహోవా మాహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుండును.

హెబ్రీ పదము యాడ: పైన చెప్పబడిన వచనముతో జ్ఞానమనే పదము హెబ్రీపదమైన యాడకి అనుబంధించబడినది. దీని యొక్క అర్ధం చూచుట ద్వారా, గమనించుట ద్వారా లేదా గుర్తు పట్టుట ద్వారా సంపూర్ణ అవగాహన కలిగి ఉండుట.

ఈ యొక్క జ్ఞానం ఎదో ఎవరో చెప్పడము లేక చదువుటవలన వచ్చిన జ్ఞానం కాదుగాని అనుభవ పూర్వకముగా సంపాదించుకొన్న జ్ఞానం ఈలేఖనం అంతా దేవుని మహిమ గల కార్యములను మరియు ఆయన మహిమా ప్రభావముతో కూడిన మహిమను చూస్తు గమనించుచూ దానిని గుర్తించె ప్రజలతో ఉంటుందని అర్ధం.

గ్రీకు పదం గొనోసస్ః అపొస్తులుడైన పౌలు కూడ దేవుని మహిమను గూర్చిన జ్ఞానంను గురించి మాట్లాడారు.

***(2 కొరింథీ 4:6)***

గనుక మేము మమ్మునుగూర్చి ప్రకటించు కొనుటలేదు గాని, క్రీస్తుయేసునుగూర్చి ఆయన ప్రభు వనియు, మమ్మునుగూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.

గ్రీకు పదమైన గొనోసస్ జ్ఞానంగా తర్జుమా చేయబడినది. వ్యక్తిగత అనుభవము ద్వారా దీనిని తెలుసుకొనుటయే దీని అర్థం.

గ్రీకు పదమైన ఫాస్ వెలుగుగా అను వదించుబడినది. దీని యొక్క అర్ధం ప్రకాశించుట, కిరణాల ప్రకాశము ద్వారా తెలియపరచబడుట.

గ్రీకు పదమైన డాంక్షాక్షా మహిమగా అనువదించబడినది దీని యొక్క అర్ధం అనుగ్రహించువాడు గొప్పవాడు మహిమ గలిగిన వాడు.

క్రొత్త నిబంధన పదాలకు అర్ధము చెప్ప (........) డబ్ల్యు ఈ వయిన్ ఈ విధముగా చెప్పచున్నది.

" గెర్నొకో జీనొసస్ యొక్క మూల పదం యొక్క అర్థం జ్ఞానంను సంపాదించుకొనుట, వచ్చి తెలుసుకొనుట, గుర్తించుట, అర్థం చెప్పకొనుట, సంపూర్ణ అవగాహన గలిగి ఉండుట. ఇది తరచుగా తెలుసుకొన్న వ్యక్తికి మరియు, తెలియ పరచబడిన అంశమునకు మధ్య ఉన్న సంబంధాన్ని చూపించు చున్నది. తెలియ పరచబడిన విషయము తెలుసుకొన్న వానికి చాలా ముఖ్యమైనది, చాలా విలువైనది. తద్వారా ఒక సంబంధమనేది ఏర్పరచబడినది.

## గ్రీకు పదము ఎపినోసస్ ః

పౌలుగారు జ్ఞానం గురించి మరల మాట్లాడారు

***(ఎఫెసీ 1:17)***

మరియు మీ మనో నేత్రములు వెలిగింప బడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యముయొక్క మహిమైశ్వర్యమెట్టిదో,

జ్ఞానం గురించి వాడబడిన గ్రీకు పదం ఎపినోసస్ ఇక్కడ గుర్తు పట్టుట, సంపూర్ణ వివేచన, జ్ఞానం గలిగి ఉండుట మరియు సంపూర్ణ వివేచనతో, అనుభవ పూర్వకమైన జ్ఞానం గలిగి ఉండుట, అనే అర్థాన్ని యిస్తుంది.

***(ఎఫెసీ 1:18).***

ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మన యందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరి మితమైన మహాత్మ్యమెట్టిదో, మీరు తెలిసికొనవలెనని,

ఎపిగినోస్కో అంటే గమనించుట, క్షుణంగా పరిశీలించి వివేకముతో గ్రహించడము అని డబ్ల్యుఈ వైన్స్ వ్రాసారు. గినోస్కోలో తెలుసుకొన్నదాని కంటే నేరుగా వ్యక్తిగతంగా ఒక విషయాన్ని గురించి అవగాహన జ్ఞానం కలిగి ఉండుట.

దేవుని యొక్క మహిమ బయలుపరచబడుటతోపాటు ప్రజలు దీనినైతే చూసారో విన్నారో మరియు అనుభవించారో వీటిని గూర్చిన సాక్ష్యంతో ఈ భూమి అంతా నింపబడుతుంది. క్రీస్తుయేసు శరీరమైన సంఘము దేవుడు యిచ్చిన శక్తి సామర్థ్యముతో సంపూర్ణముగా పనిచేయుట వలన చెప్పు సాక్ష్యము వలన కలుగు ప్రతిఫలం వలన ఈ భూమి అంతటమీద దేవుని మహిమ కనబడుతుంది.

మనం దేవుని ముఖంను వెదుకుటవలన ఆయన సన్నిధి లోనికి వచ్చుటవలన కలుగు అద్భుతమైన వాగ్ధానాన్ని భక్తుడైన దానియేలు తెలియచేస్తున్నారు.

***(దానియేలు 11:32)***

అందుకతడు ఇచ్చకపుమాటలు చెప్పి నిబంధన నతిక్రమించువారిని వశపరచుకొనునుబీ అయితే తమ దేవుని నెరుగువారు బలముకలిగి గొప్ప కార్యములు చేసెదర

## ఆరాధించు స్థలంలలో దేవునికి మహిమ ః

## పాత నిబంధన క్రింద ః

పాత నిబంధన కాలంలో పా నిబంధన క్రిద దేవుని సన్నిధి ఆయనను ఆరాధించె స్థలములలో ఉండేది. ఎప్పుడైతే యాజకులు నిబంధన మందసాన్ని అతిపరిశుద్ధ స్థలంలోనికి తీసుకొని వచ్చినప్పుడు మందసమంతా దేవుని మహిమతో ఆయన సన్నిధితో నింపబడేది.

సొలోమోను కట్టించిన మందిరములో ఎప్పుడైతే జనులు మరియు యాజకులు అందరు ఒకటిగా కూడి ఏకమనస్సుతో దేవుని స్తుతించి, ఆరాధించినప్పుడు మందిరమంతా దేవుని మహా ఘనతతో నింపబడినది.

***(2 దిన 5:12-14)***

12 ఆసాపు హేమాను యెదూతూనుల సంబంధ మైనవారును, వారి కుమారులకును సహోదరులకును సంబంధికులగు పాటకులైన లేవీయులందరును, సన్నపు నారవస్త్రములను ధరించుకొని తాళములను తంబురలను సితారాలను చేత పట్టుకొని బలిపీఠమునకు తూర్పుతట్టున నిలిచిరి,

13 వారితో కూడ బూరలు ఊదు యాజకులు నూట ఇరువదిమంది నిలిచిరి బూరలు ఊదువారును పాట కులును ఏకస్వరముతో యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు గానముచేయగా యాజకులు పరిశుద్ధస్థలములో నుండి బయలువెళ్లి, ఆ బూరలతోను తాళములతోను వాద్యములతోను కలిసి స్వరమెత్తియెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండునని స్తోత్రముచేసిరి.

14 అప్పుడొక మేఘము యెహోవా మం దిరము నింద నిండెను యెహోవా తేజస్సుతో దేవుని మందిరము నిండుకొనగా యాజకులు తమ సేవా కార్యక్రమములు నిర్వహించలేకపోయిరి.

క్రొత్త నిబంధనలో : యేసు క్రీస్తు చిందించిన రక్తంద్వారా మనం అందరము క్రొత్త నిబంధన లో ప్రవేశించాము మనకి బదులుగా ఆయన చెసిన బలియాగం వలన మానవ జాతితో నివశించలేని దేవుని మహిమ యిప్పుడు మానవ జాతి తో మానవ జాతిపైన నివశించుచున్నది.

## మహిమగల సంఘము గురిచిన మర్మము :

మనం జీవించుచున్న ఈ కాలాన్ని పాత నిబంధన ప్రవక్తలు చూడలేదు. వారు సంఘ కాలాన్ని చూడలేదు. దాని ఫలితముగా ఇది మర్మంగానే ఉంది. పేతురు యేసు క్రీస్తు కోసం మాట్లాడిన మర్మం నీవు సజీవుడవైన దేవుని కుమారుడివి అనునది గత కాలంతో దాచబడిఉన్న మర్మం యొక్క ప్రారంభము. ఈ మర్మము మీద యేసు క్రీస్తు తన సంఘాన్ని కడతారని చెప్పారు.

చాల ప్రాముఖ్యమైన (పునాదివంటి) సత్యం

***మత్తయి 16:13-15 13***

యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతములకు వచ్చిమనుష్యకుమారుడెవడని జనులు చెప్పకొనుచున్నారని తన శిష్యులను అడుగగా

14 వారుకొందరు బాప్తిస్మ మిచ్చు యోహాననియు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మీయా అనియు లేక ప్రవక్త లలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి.

15 అందుకాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నా రని వారి నడిగెను.

పేతురుకు యివ్వబడిన ప్రత్యక్షత

***మత్తయి 16:16-17 16***

అందుకు సీమోను పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను.

17 అందుకు యేసుసీమోను బర్ యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేకాని నరులు2 నీకు బయలు పరచలేదు.

## నాలుగు లక్షణాలు :

***మత్తయి 16:18-19***

18 మరియు పేతురు నీవు ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను.

19 పరలోకరాజ్యముయొక్క తాళపుచెవులు నీ కిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోక మందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను.

యేసయ్య తాను నిర్మించుచున్న ఈ సంఘము ఎంత శక్తితో కూడికొని ఉంటాది అంటే దీనిఎదుట సాతాను మరియు వాడి ప్రభుత్వము నిలువజాలదు. అది రాజ్యపు తాళపు చెవులు కలిగి, విప్పుటకు మరియు బంధించుటకు అధికారము కలిగి ఉంటుంది.

## సంఘము గురించిన పౌలుకు యివ్వబడిన ప్రత్యక్షత ః

ఈ మర్మం గురించి మాట్లాడుచు పౌలు ఏమన్నారు అంటే

***(ఎఫెసీ 5:32)***

ఈ మర్మము గొప్పది అయితే నేను క్రీస్తునుగూర్చియు సంఘమునుగూర్చియు చెప్పుచున్నాను.

## మర్మం ః

అపొస్తు పౌలు సంఘం అనేది గత కాలంలో ఎన్నడు బయలుపరచబడు సత్యం అని చెప్పారు.

***(ఎఫెసీ 3:1-5)***

1 ఈ హేతువుచేత అన్యజనులైన మీనిమిత్తము క్రీస్తు యేసుయొక్క ఖైదీనైన పౌలను నేను ప్రార్థించుచున్నాను.

2 మీకొరకు నాకనుగ్రహింపబడిన దేవుని క ృపవిషయమైన యేర్పాటును గూర్చి మీరు వినియున్నారు.

3 ఎట్లనగాక్రీస్తు మర్మము దేవదర్శనమువలన నాకు తెలియపరచ బడినదను సంగతినిగూర్చి మునుపు సంక్షేపముగా వ్రాసి తిని.

4 మీరు దానిని చదివినయెడల దానినిబట్టి ఆ క్రీస్తు మర్మమునుగూర్చి నాకు కలిగిన జ్ఞానము గ్రహించుకొన గలరు.

5 ఈ మర్మమిప్పుడు ఆత్మమూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడి యున్నట్టుగా పూర్వకాలములయందు మనుష్యులకు తెలియ పరచబడలేదు. అన్యులు కూడ యిందులో పాలి భాగస్తులు. అన్యులుకుడ జత వారసులని పౌలుగారు అర్థం చేసుకున్నారు.

***(ఎఫెసీ 3:6-9)***

6 ఈ మర్మమేదనగా అన్యజనులు, సువార్తవలన క్రీస్తుయేసునందు, యూదులతోపాటు సమానవారసులును, ఒక శరీరమందలి సాటి అవయవ ములును, వాగ్దానములో పాలివారలునై యున్నారను నదియే.

7 దేవుడు కార్యకారియగు తన శక్తినిబట్టి నాకు అనుగ్రహించిన క ృపావరము చొప్పున నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని.

8 దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున,

9 పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘముద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడ వలెనని ఉద్దేశించి,

## దేవుని యొక్క జ్ఞానాన్ని తెలియపరచడానికి ః

సంఘము యొక్క ముఖ్య ఉద్ధేశము ఏమింటే, ఆత్మ మండలములో ఉన్న విషయాలను

మరియు అధికారాన్ని బయలుపరచి అనేకులు దేవుని యొక్క జ్ఞానాన్ని స్వీకరించెలా చేయుట

*(ఎఫెసీ 3:10-12)*

10. శోధింపశక్యము కాని క్రీస్తు ఐశ్వర్య మును అన్యజనులలో ప్రకటించుటకును,

11 సమస్తమును స ృష్టించిన దేవునియందు పూర్వకాలమునుండి మరుగై యున్న ఆ మర్మమునుగూర్చిన యేర్పాటు ఎట్టిదో అందరి కిని తేటపరచుటకును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను.

12 ఆయనయందలి విశ్వా సముచేత ధైర్యమును నిర్భయమైన ప్రవేశమును ఆయననుబట్టి మనకు కలిగియున్నవి. యేసయ్య కడతాను అన్న సంఘము యొక్క సంపూర్ణ అర్ధాన్ని సాతాను మనవద్దనుంచి దాచి దేవుని రాజ్యంలో పాలిభాగస్తులమైన మన యొక్క సామర్ధ్యాన్ని మనం తెలుసుకోకుండ సాతాను మనలను గ్రుడ్డితనంతో ఉంచింది.

మరల ఎఫెసీ 5వ అధ్యాయములో సంఘము ఒక మర్మం అని తెలియపరచారు.

## సంఘం మరియు దాని యొక్క అర్ధం :

సంఘం అనేది ఒక జాతి మీద కట్టబడలేదు అందులో అన్యులు కూడ చేర్చబడాలి (అన్యులు అనగా యూదేతరులు) సంఘం అనేది క్రీస్తులోఉన్న ప్రతి ఒక్కరితోను నిర్మించబడినది. క్రీస్తు యేసులో పురుషుడు అనిగాని స్త్రీ అని గాని యూదుడని గాని గ్రీకు దేశస్థుడని గాని, స్వతంత్రుడు లేక బానిస అని గాని, జాతి, కుల, మత బేధాలు ఆస్థి అంతస్తు అనే తారతమ్యలు ఏవి ఉండకూడదు.

*(గలతీ 3:28).*

ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు.

ఎళ్ల తరబడి వస్తున్న సాంప్రదాయాలను బట్టి సంఘముతన యొక్క వాక్యానుసారమైన అర్ధం కొల్పోయింది. అనేకులకు అది ఒక మతసంబంధమైన భవనము లేదా మనుష్యుల చేత నిర్మించ బడిన ఒక సంస్థ.

యేసయ్య నిర్మించాలని అనుకొన్న సంఘము యొక్క నిజమైన అర్ధాన్ని మననుంచి దాచి సాతాను మనలను సంఘం యొక్క పనితీరుతో మనం చేయవలసిన పనులను చేయకుండ అడ్డగించారు.

## మనమే సంఘము :

సంఘం కోసం యివ్వబడిన ప్రతి వాగ్ధానం మన కోసం యివ్వబడిన వాగ్ధానమే మనమే నేడు క్రీస్తు సంఘం.

## మహిమ గల సంఘం :

యేసయ్య తాను నిర్మించుతాను అన్న సంఘము అది మన మహిమ కసం మాత్రమే. ఇదే దేవుడు మనగురించి అనుగ్రహించిన క్రొత్త ప్రత్యక్షత.

*(1 కొరింథి 2:7).*

దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము ఈ జ్ఞానము మరుగైయుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను.

ఆదాము హవ్వ పాపం చేసినప్పుడు వాళ్ళు దేవుడు అనుగ్రహించిన మహిమను కోల్పోయారు. మహిమ నూతన సృష్టి అయినమనకు ఆయన సంఘముతో తిరిగి అనుగ్రహించబడినది.

### మహిమగల నిరీక్షణ ః

నీవు సజీవుడైన దేవుని కుమారుడవు, అను దానితో క్రీస్తు అనుపదమునకు మహిమగల నిరీక్షణ అని మర్మయుక్తమైన అర్ధం. వాస్తవము ఏమిటంటే క్రీస్తు (అభిషక్తుడు) తానే స్వయంగా మనతో తన సంఘముగా జీవిస్తారు. దానిని మహిమగల నిరీక్షణగా సంబోధించారు.

***(కొలస్స 1:27).***

అన్యజనులలో ఈ మర్మముయొక్క మహి మైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీ యందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడను6 సంగతిని దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి

### దేవుని జ్ఞానం బయలుపరచబడుట ః

ప్రారంభము నుండి దాచబడిన మర్మము సంఘము ద్వారా దేవదూతలందరికి బయలు పరచబడినది. ''పరలోకంలో ప్రధానులకు, అధికారులకు'' పౌలుగారు ఏమివ్రాసారంటే

***ఎఫెసీ 3:8-12 8***

దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున,

9 పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘముద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడ వలెనని ఉద్దేశించి,

10 శోధింపశక్యము కాని క్రీస్తు ఐశ్వర్య మును అన్యజనులలో ప్రకటించుటకును,

11 సమస్తమును స ృష్టించిన దేవునియందు పూర్వకాలమునుండి మరుగై యున్న ఆ మర్మమునుగూర్చిన యేర్పాటు ఎట్టిదో అందరి కిని తేటపరచుటకును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ క ృప అనుగ్రహించెను.

12 ఆయనయందలి విశ్వా సముచేత ధైర్యమును నిర్భయమైన ప్రవేశమును ఆయననుబట్టి మనకు కలిగియున్నవి.

### బయటకు పిలువబడినవారు :

గ్రీకు భాషలో ''ఎక్లిషియ'' అనే పదము సంఘంగా అనువదించబడినది. ఎక్ అనగా బయటకు, ''కెలియో'' అనే పదానికి పిలువబడుట అని అర్ధం. దీనియొక్క అర్ధం బయటకు పిలువబడుట. మనం సంఘముగా దేవుని చిత్తానుసారంగా ఆయన ఉద్ధేశ్యమును బట్టి, బయటకు పిలువబడుట.

***(2 తిమోతి 1:8-10)***

8 కాబట్టి నీవు మన ప్రభువు విషయమైన సాక్ష్యమును గూర్చియైనను, ఆయన ఖైదీనైన నన్నుగూర్చియైనను సిగ్గుపడక, దేవుని శక్తినిబట్టి సువార్తనిమిత్తమైన శ్రమానుభవములో పాలివాడవై యుండుము.

9 మన క్రియలనుబట్టి కాక తన స్వకీయ సంకల్పమును బట్టియు, అనాదికాలముననే క్రీస్తుయేసునందు మనకు అనుగ్రహింపబడినదియు,

10 క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షతవలన బయలుపరచబడి నదియునైన తన క ృపనుబట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను. ఆ క్రీస్తుయేసు, మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను. రోమా 8:28. దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.

ఆయన చిత్తానుసారంగా, ఆయన ఉద్ధేశానుసారముగా బయటకు పిలువబడిన మనమే సంఘము. దేవుడు మన కొరకు నిత్యమైన ప్రణాళిక కలిగిఉండి మరియు ఆ నిత్యమైన ప్రణాళిక

ప్రకారము పిలిచారు.

### యేసు క్రీస్తుకు వధువు :

మనం యేసు క్రీస్తుకు వధువుగా ఉండుటకు పిలువబడ్డారు. ఎఫెసీ 5:25-32 25 పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి,

26 అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను,

27 నిర్దోష మైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తనయెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను.

28 అటువలెనే పురుషులుకూడ తమ సొంతశరీరములనువలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు.

29 తన శరీరమును ద్వేషించినవాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంర క్షించుకొనును.

30 మనము క్రీస్తు శరీరమునకు అవయవములమై యున్నాము గనుక అలాగే క్రీస్తుకూడ సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు.

31 ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనునుబీ వారిద్దరును ఏకశరీరమగుదురు.

32 ఈ మర్మము గొప్పదిబీ అయితే నేను క్రీస్తునుగూర్చియు సంఘమునుగూర్చియు చెప్పుచున్నాను.

దేవుడు అనుగ్రహించిన వివాహ వ్యవస్థమీద ఎందుకు యింతగా సాతాను పోరాడుచున్నాడు అను దాని మీద ఏమైన అనుమానం ఉందా? వివాహము అనేది యేసుక్రీస్తుకు మరియు వధువైన సంఘంతో ఐక్య పరచబడుటకు సాధనం.

## దేవుని ఉద్దేశము :

***ఎఫెసీ 3:21***

క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక. ఆమేన్.ఆయన ఉద్దేశము మీద పిలువబడిన మనం ఇప్పుడు వ్యక్తి గతంగాను మరియు సామూహికముగాను దేవుని సంఘం అయినాము. ఇప్పుడు మనం బయటకు పిలువబడిన ఆ సమూహములో మనమందరము కూడ భాగము మరియు నా సంఘము అని పిలవడానికి ఎన్ను కొన్న విశ్వాస సమూహం. క్రీస్తు యేసుకు వధువుగా పిలువబడుచున& సంఘం పాత నిబంధన కాలంలో యోషే గుడారము, దావీదు గుడారము, నిబంధన యందసపు చోటు, దావీదు కుమారుడైన సొలొమోను చేత కట్టించబడిన మందిరము, ఇవి అన్ని సంఘముగా పిలువబడుచున్న యింటికి సాదృశ్యముగా (నమూనగా) ఉంది.

***యెషయా 60:7;***

నీ కొరకు కేదారు గొఱ్ఱమందలన్నియు కూడుకొనును? నెబాయోతు పొట్లేళ్లు నీ పరిచర్యకు ఉపయోగము లగును అవి నా బలిపీఠముమీద అంగీకారములగును నా శ ృంగార మందిరమును నేను శ ృంగారించెదను.

*కీర్తన 26:8;*

యెహోవా, నీ నివాసమందిరమును నీ తేజోమహిమ నిలుచు స్థలమును నేను ప్రేమించు చున్నాను. యెహెజ్కేలు 44:4; అతడు ఉత్తరపు గుమ్మము మార్గముగా మందిరము ఎదుటికి నన్ను తోడుకొని వచ్చెను. అంతలో యెహోవా తేజోమహి మతో యెహోవా మందిరము నిండియుండుట చూచి నేను సాగిలపడగా

*హగ్గయి 2:9.*

ఈ కడవరి మందిరము యొక్క మహిమ మునుపటి మందిరముయొక్క మహిమను మించునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెల విచ్చుచున్నాడు. ఈ స్థలమందు నేను సమాధానము నిలుప ననుగ్రహించెదనుబీ ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు.

## మహోన్నతుడైన దేవుని యొక్క రహస్యమైన చోటు :

మహన్నతుడైన దేవుని రహస్యమైన చోటుకు మనం ఆత్మమండలములో కొనిపోబడతాం. అక్కడ మనం దేవునికి ఎంతో సమీపముగా ఉండి, మనమట్టుకు మనం దేవుని బలిష్టమైన రెక్కల క్రింద చూసుకుంటాం. ఒక నిజమైన ఆరాధికునికి, అప్పుడప్పుడు వెళ్ళివచ్చె స్థలం కాదుగాని, నిత్యం ఆయన అద్భుతమైన ప్రశన్నతతో ఆయనతో ఉండి, నిత్యం జీవించుస్థలం.

*కీర్తన 91:1-12*

మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడను విశ్రమించువాడు.

2 ఆయనే నాకు ఆశ్రయము నా కోట నేను నమ్ము కొను నా దేవుడని నేను యెహోవానుగూర్చి చెప్పుచున్నాను.

3 వేటకాని ఉరిలోనుండి ఆయన నిన్ను విడిపించును నాశనకరమైన తెగులు రాకుండ నిన్ను రక్షించును

4 ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును ఆయన సత్యము, కేడెమును డాలునై యున్నది.

5 రాత్రివేళ కలుగు భయమునకైనను పగటివేళ ఎగురు బాణమునకైనను

6 చీకటిలో సంచరించు తెగులునకైనను మధ్యాహ్నమందు పాడుచేయు రోగమునకైనను నీవు భయపడకుందువు.

7 నీ ప్రక్కను వేయి మంది పడినను నీ కుడిప్రక్కను పదివేల మంది కూలినను అపాయము నీ యొద్దకురాదు.

8 నీవు కన్నులార చూచుచుండగా భక్తిహీనులకు ప్రతిఫలము కలుగును

9 యెహోవా, నీవే నా ఆశ్రయము అని నీవు మహోన్నతుడైన దేవుని నీకు నివాసస్థలముగా చేసికొనియున్నావు

10 నీకు అపాయమేమియు రాదు ఏ తెగులును నీ గుడారమును సమీపించదు

11 నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలను ఆజ్ఞాపించును

12 నీ పాదములకు రాయి తగులకుండ వారు నిన్ను తమ చేతులమీద ఎత్తి పట్టుకొం దురు

## మహోన్నతుడైన దేవుని రహస్య స్థలం :

***కీర్తన 91:1***

యిక్కడ సీథర్ అనే హెబ్రీ పదం వాడబడినది. కప్పట, రహస్యమైన స్థలం లేదా సురక్షితమైన స్థలం అని దీని అర్థం.

### సర్వోన్నతుని రెక్కల క్రింద :

***కీర్తన 91:1***

పేతురుగారి నీడ పడినప్పుడు, ప్రజలు స్వస్థత మరియు విడుదల పొందారు. అలాంటప్పుడు మనం ఆ సర్వోన్నతమైన దేవుని రెక్కల క్రింద జీవించి ఎంతగా ఆశించవచ్చు.

***అపొస్తు 5:15-16.***

## నా ఆశ్రయమా, నా దుర్గమా ః

కీర్తన 91:2, 3 దేవుడు మనలను సాతాను యొక్క తంత్రముల నుండి మరియు సమస్తమైన రోగాలనుంచి కాపాడతాడు.

### ఆయన రెక్కల క్రింద :

***కీర్తన 91:4***

### ఏభయము లేకుండ :

***కీర్తన 91:5-7***

### మన దాగుచోటు ః

***కీర్తన 91:8-10***

### దేవ దూతల కావలి ః

***కీర్తన 911-12***

మనం దైవికమైన అసాధారణమైన కాపుదలను ఆశించవచ్చు.

## మహిమ గల సంఘం ః

నేడు సంఘములో జరుగుచున్న ఆరాధన క్రమమును చూసి పాలు పంపులు పొందుకొంటు మనమట్టుకు మనమే కృంగిపోయి దేవుడు తన సంఘమును గూర్చి చెప్పుచున్న, అద్భుతమైన విషయాలను చూడలేకుండ ఉన్నాం. ఆయన మన ఆచార సాంప్రదాయాలకు అలవాటుపడి జీవం కొల్పొయిన సంఘం కోసం మాట్లాడుట లేదు గాని తన శరీరమైన విశ్వాసుల కోసం మాట్లాడు

చున్నారు. మనమే ఆయన సంఘం.

### క్రీస్తు తన సంఘాన్ని ప్రేమించుచున్నారు ః

***ఎఫెసీ 5:25-27***

శ్రమలు అన్ని మేలు గురించి పనిచేస్తాయి.

***2 కొరింథీ 4:17.***

మనలను మహిమ లోనికి తీసుకొని వస్తాయి.

***(రోమ 8:18-19)***

చీకటిలో నుంచి వెలుగు ప్రకాశిస్తాది.

***(2 కొరింథీ 4:6),***

***యెషయా 58:8,***

***ఎఫెసీ 3:21***

### ఉజ్జీవము రాబోతుంది ః

సంఘానికి రాబోతున్న దేవుని మహజమే ఉజ్జీవము.

***యెషయా 60:7,***

***హగ్గయి 2:7-9,***

***యెషయా 60:1-4.***

### అన్యుల ధనాన్ని తీసుకొనివస్తుంది ః

***యెషయా 60:5-7***

### దేవుని మహిమ ఈ భూమి మీదకు దిగివచ్చినప్పుడు :

దేవుని మహిమ ఈ భూమి మీదకు దిగి వచ్చిన రోజు ఎంత మహిమగల రోజై యుంటాది. మనం అత్యున్నతమైన మహిమను, నిత్యము పెరుగు చున్న మహిమను, భూమి అంతటిని నింపె మహిమను అనుభవిస్తాం. నీ కొరకు నా కొరకు దేవుడు యిది ఆశీస్తున్నాడు. మనం మన ప్రకృతి సంబంధమైన మనస్సును అసాధారణ గల మనస్సుగా నూతన పరచు కొన్నప్పుడు దేవుడు చెప్పినవన్ని సత్యమని నమ్మి మన ఆత్మను దానిని పొందుకొనుటకు అనుమతించినప్పుడు మనం ఎక్కడకు వెళ్ళిన అక్కడ అద్భుతాలను చూస్తాం.

### అసాధారణమైన ఆరోగ్యం మరియు సమస్తం అనుగ్రహించబడుట ః

యోహాను వ్రాసిన 3వ పత్రిక 2వ వచనము ప్రకారము మనం ఆరోగ్యముగా అన్ని విషయాలలో వర్ధిల్లుట దేవుని చిత్తమై ఉంది.

*3 యోహాను 1:2*

**అసాధారణముగా అవసరాలను తీరుస్తారు ః**

*ఫిలిప్పీ 4:19*

వాక్యమును బట్టి దేవుడు మన ప్రతి అవసములను తీరుస్తాడని తెలుసు.

*కీర్తన 105:7, 39, 40, 41*

ప్రకారము మనం వెండి, బంగారము కొరకు ఆరోగ్యవంతమైన శరీరము కొరకు మరియు అసాధారణమైన ఆహార బలం కొరకు మనం దేవుని నమ్ముతాం.

*కీర్తన 105:37, 39-41.*

అసాధారణమైన సంతోషము ఃదేవుని సన్నిధిలో మనం అవధులు లేని సంతోషమును అనుభవిస్తాం.

*కీర్తన 105:43, 16:11, 27:8.*

నిత్యం మనతో ఉండే దేవుని సన్నిధి ఃమనం మన శత్రువులను ఎదుర్కొనే సమయములో కూడ దేవుని సన్నిధిని అనుభవించగలం.

*కీర్తన 23:5*

**ఆయన స్వరం వినగలం ః**

మనం దేవుని స్వరం వినగలం

*యోహాను 10:3, 4.*

**ఆయన రెక్కల క్రింద :**

మనం ఆయన సురక్షితమైన రెక్కల క్రింద ఉండగము.

*కీర్తన 105:39*

ఆయన మహిమలో ఉన్న వెచ్చదనంతో మనలను భద్రపరచుతాడు.

*జెకర్యా 2:5*

మనలను బద్రపరచుటకు ఆయన మహజగల అగ్నిని పంపించుతాడు.

## ప్రత్యక్షత - ప్రకాశం మరియు వెలుగును ఇస్తాడు ః

దేవుడు మనకు తన అసాధారణమైన వెలుగును అనుగ్రహిస్తాడు

*2 కొరింథి 4:6.*

**ఆలోచన చెప్పి నడిపిస్తాడు ః**

దేవుడు మనకు తన ఆలోచన చెప్పి నడిపిస్తాడు.

*నెహెమ్య 9:19*

శత్రువు నుంచి కాపాడతాడు. దేవుడు తన దేవదూతను పంపి మనలను మన శత్రువుల నుంచి కాపాడుతారు.

*నిర్గమ 14:19-20;*

*యెషయా 58:8.*

## మన దేశాన్ని కాపాడతారు :

ఆయన మన దేశాన్ని బాగు చేస్తారు.

*2 దినవృత్తా 7:14*

### బలపరచుతారు :

ఆయన మన ఆత్మ పురుషుని బలపరుస్థారు.

*ఎఫెసీ 3:16.*

### అసాధారణమైన మహిమ :

దేవుడే మన అసాధారణమైన మహిమ.

*కీర్తన 3:3,*

*యెషయా 60:1, 5, 6*

### దేవుడు సెలవిచ్చారు :

*యెషయా 40:3-5*

## మీ ఆలోచన కై కొన్ని ప్రశ్నలు :

1 మహోన్నతుని యొక్క రహస్య స్థలమేది?

మీ జవాబుకు సరిపడే 3 లేఖన భాగాలను వ్రాయండి.

2. దేవుని సన్నిధిలో మునిగి తేలుట వలన కలిగే లాభమేమిటి?